


# విజయభాను


45వ వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 08-10-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 24 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# మహిళలకు సుస్థిర ఆదాయ కల్పనే లక్ష్యం

## ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి




ఒంగోలు: వైఎస్సార్ ఆసరా రెండో విడత కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒంగోలులో ప్రారంభించారు. ఆసరా సాయాన్ని ఈ నెల 18 వరకు డ్వాక్రా మహిళల పొదుపు ఖాతాలో నగదు జమ చేయనున్నట్లు సీఎం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొదుపు సంఘాలకు ఇచ్చిన రుణాల వాగ్దానాన్ని నిలబెట్టుకున్నామన్నారు. దేవీ నవరాత్రుల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం శుభపరిణామమని తెలిపారు. ఈ నెల 13, 14న పండగ కారణంగా అర్హుల ఖాతాలో నగదు జమ అవ్వదన్నారు. అలాగే కడప జిల్లాలో ఎన్నికల కోడ్ ఉన్నందున ఆ జిల్లాకు చెందిన వారికీ నగదు ఖాతాలో జమ అవ్వదని తెలిపారు. "మహిళలకు సుస్థిర ఆదాయం కల్పించాలనే లక్ష్యంగా పనిచేస్తున్నాం. గతంలో 18.36 శాతం నిరర్థక సంఘాలు ఉండేవి. ఆసరా కార్యక్రమంతో అవి 0.7 శాతానికి తగ్గాయి. సీ, డీ గ్రేడ్ సంఘాలు ఇప్పుడు ఏ, బీ గ్రేడ్‌గా ఎదిగాయి. రుణాల రికవరీ శాతం గణనీయంగా పెరిగింది. ఐటీసీ, అమూల్ వంటి సంస్థలతో ఒప్పందం చేసుకుని కార్యక్రమాలు చేపడుతున్నాం. 21 వ శతాబ్దపు ఆధునిక మహిళ ఆంధ్రప్రదేశ్‌లోనే ఉద్భవించాలని కోరుకుంటున్నా. ఒప్పందాలతో మహిళలకు స్వయం ఉపాధి కార్యక్రమాలు చేస్తున్నాం. రాష్ట్రంలో 61 లక్షల మందికి పింఛను ఇస్తున్నాం. 7.97 లక్షల సంఘాల్లోని 78.76 లక్షల మంది మహిళల పొదుపు ఖాతాల్లో రూ.6,439 కోట్లను జమ చేయనున్నాం. ఒంగోలు పట్టణంలో తాగునీటి కోసం రూ. 400 కోట్ల ప్రాజెక్టు మంజూరు చేస్తున్నాం. వెలిగొండ ప్రాజెక్ట్ పనులను ప్రభుత్వం పరుగులు పెట్టిస్తోంది. రెండో టన్నెల్ పనులు శరవేగంగా చేస్తున్నాం. 2022 ఆగస్టు నాటికి మొదటి టన్నెల్ నుంచి నీటిని విడుదల చేస్తాం" అని సీఎం తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట

## రెండవ విడత వై.ఎస్.ఆర్. ఆసరా పథకం ప్రారంభం

### రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు




విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ వారి అభివృద్ధికై ఆర్థిక చేయూత నందిస్తూ మహిళలను అన్ని రంగాలలో అగ్రస్థానం లో నిలబెడుతున్నదని రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక వి.ఎం.ఆర్.డి.ఎ., చిల్డ్రన్ ఎరినాలో రెండవ విడత వై.ఎస్.ఆర్. ఆసరా పథకాన్ని ప్రారంభించారు. ఒంగోలులో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన రెడ్డి రెండవ విడత వై.ఎస్.ఆర్ ఆసరా పథకాన్ని ప్రారంభించగా జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళా పక్షపాతి అని నామినేటెడ్, డైరక్టర్ తదితర పోస్టులను మహిళలకే కేటాయించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తన పాదయాత్రలో ఇచ్చిన హామీలను తూ.చ తప్పకుండా పాటిస్తూ మహిళలకు ఆర్థిక చేయూత నందించి వారు స్వయం శక్తితో నిలబడే విదంగా కృషి చేస్తున్నారన్నారు. గత సంవత్సరం కరోనా లాక్ డౌన్ సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి తాను ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడత వై.ఎస్.ఆర్ ఆసరా పథకాన్ని అమలు చేసారన్నారు. దేశంలో ఎక్కడా లేని విదంగా అత్యదిక టెస్టులు, వ్యాక్సినేషన్ వేసిన ఘనత మన రాష్ట్రానిదే అన్నారు. ఎవరి రికమండేషన్ లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి కులమతాలు,

తరువాయి 2లో..



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వర్ణకవచాలంకరణలో భక్తులకు అభయమిస్తున్న బెజవాడ కనకదుర్గమ్మ

## ప్రారంభమైన శ్రీవారి బ్రహ్మోత్సవాలు



తిరుమల: ప్రతి ఏటా శరన్నవరాత్రుల సందర్భంగా తిరుమలలో జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభం అయ్యాయి. ధ్వజారోహణంతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. వైభవంగా ధ్వజారోహణం జరిగింది. దీనిలో భాగంగా వైదిక కార్యక్రమాలు నిర్వహించారు అర్చకులు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అర్చకులు ధ్వజపటం ఎగురవేసి ముక్కోటి దేవతలను ఆహ్వానించారు. నేటి రాత్రి (గురువారం) పెద్దశేష వాహన సేవ ఉండనుంది.

### ఏపీలో కొత్తగా 643 కరోనా కేసులు.. 8 మరణాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గడచిన 24 గంటల్లో 48,028 మంది నమూనాలు పరీక్షించగా 643 కొత్త కేసులు నమోదయ్యాయి. 8 మంది మృతి చెందారు. కరోనా నుంచి నిన్న 839 మంది కోలుకున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 8,550 యాక్టివ్ కేసులు ఉన్నాయని వైద్యారోగ్యశాఖ బులెటిన్‌లో

తరువాయి 2లో..

# హెల్త్ హబ్స్ లో అత్యాధునిక వైద్యం అందించే ఆసుపత్రులు ఏర్పాటు

- ఇకపై హెల్త్ కార్డులలో వ్యక్తి ఆరోగ్య వివరాలు
- థర్మల్ కేంద్రాలు ఎదుర్కొంటున్న బొగ్గు కొరతకు కేంద్రం తక్షణ ప్రత్యమ్నాయం చూపాలి
- నోబెల్ అవార్డు గ్రహీతలు బెంజమిన్ లిస్ట్, డేవిడ్ మాక్ మిలన్ లకు శుభాకాంక్షలు
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన బాలింతలకు రూ.11వేలు ఆర్థిక సహాయం ఒక్క ఏపిలోనే
- ఆక్స్ ఫర్డ్ డిక్షనరీల పంపిణీ విషయంలో ప్రతిపక్ష పార్టీ తప్పుడు ప్రచారం

- ట్విట్టర్ వేదికగా ఎంపీ (రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం : రాష్ట్ర ప్రజలు వైద్యం కోసం ఇతర రాష్ట్రాలకు వెల్లాల్సిన అవసరం ఉండకూడదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారులకు స్పష్టం చేసారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి పేర్కొన్నారు. గురువారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. ఏయే చికిత్సల కోసం ఇతర రాష్ట్రాలకు వెల్తున్నారో అటువంటి వైద్యం అందించే ఆసుపత్రులను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటవుతున్న హెల్త్ హబ్స్ లో నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖపై ముఖ్యమంత్రి నిర్వహించిన

తరువాయి 2లో..

# జిల్లా ఆర్థికాభివృద్ధికి బ్యాంకులే కీలకం

## జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున



విశాఖపట్నం : జిల్లా ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ పథకాలను అందజేయడంలో బ్యాంకులు ముఖ్య భూమికను పోషించారు. గురువారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సాంవత్సరిక రుణ ప్రణాళిక (Annual Credit Plan) అమలు పై జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల జిల్లా అధికారులు, బ్యాంకు అధికారులు సమన్వయంతో వ్యవసాయ, ఉపాధి, పారిశ్రామిక, డ్వాక్రా, పశుసంవర్ధక, మత్స్య, వాణిజ్య రంగాల స్వయం సమృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వివిధ రంగాలకు సంబంధించి ఆయా శాఖల పరిధిలో నిర్వహిస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు బ్యాంకుల తోడ్పాటు గురించి ఆయన సమీక్షించారు. బ్యాంకింగ్ సేవలను ఎలా ఉపయోగించుకోవాలో గ్రామ స్థాయి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డ్వాక్రా మహిళలకు ఉపాధి

తరువాయి 2లో..

# దుర్గమ్మను దర్శించిన గవర్నర్ దంపతులు



విజయవాడ: ఇంద్రకీలాద్రిపై స్వర్ణకవచాలంకృత దుర్గాదేవి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ దంపతులు గురువారం దర్శించుకున్నారు. గవర్నర్ దంపతులకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే

తరువాయి 2లో..




## దేవీ నవరాత్రి మహోత్సవాలలో పాల్గొన్న నగర మేయర్



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు 2వ జోన్ పరిధిలో పలు వార్డులలో దేవీ నవరాత్రుల మహోత్సవాలలో పాల్గొన్నారు. గురువారం మేయర్ దంపతులు ఆరిలోవలోని పెద్దగదిలి ఎర్నిదుర్గమాంబ సన్నిదిలోనూ, 10వ వార్డు శాంతినగర్ లో సిద్ధార్థ యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసి దుర్గ మండపంలోను, 11వ వార్డులో ఎం.కె. స్టాండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా దేవి నవరాత్రుల మహోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ప్రజలు సుఖసంతోషాలతో పాటు నగరాభివృద్ధి జరగాలని, కరోనా మహమ్మారి నుండి ప్రజలను కాపాడాలని దుర్గా దేవిని వేడుకున్నట్లుగా మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ యూత్ ప్రెసిడెంట్ ఒమ్మి శ్రీను, వివిధ సంఘాల యూత్ సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల అభ్యున్నతికి కృషి

### శాసనసభ్యులు ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం : రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల అభ్యున్నతికి కృషి చేస్తోందని స్థానిక శాసనసభ్యులు ధర్మాన ప్రసాదరావు తెలిపారు. వై.యస్.ఆర్.ఆసరా పథకం రెండవ విడతలో భాగంగా శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో శ్రీకాకుళం నియోజకవర్గంలో గల మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొని నియోజకవర్గంలోని 45,648 మహిళా సంఘ సభ్యులకు రెండో విడత వై.యస్.ఆర్ ఆసరా పథకం క్రింద రూ. 30,99,14,944 విలువ గల చెక్కును మహిళ సంఘాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్ధికంగా నిలదొక్కుకోవాలనే సదుద్దేశ్యంతో మహిళలకు అన్నివిధాల ఆర్ధిక ప్రోత్సాహాన్ని అందజేస్తున్నట్లు చెప్పారు. మహిళ సంఘాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, నాడు పాదయాత్రలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు మహిళా సంఘాలకు ఉన్న రుణాలను నాలుగు విడతలుగా చెల్లించడం జరుగుతుందని గుర్తుచేసారు. అందులో భాగంగా 2020 సెప్టెంబర్ 11న మొదటి విడత మొత్తాన్ని మహిళా సంఘాల పొదుపు ఖాతాల్లో జమచేయడం జరిగిందని, ఇపుడు రెండవ విడత క్రింద నియోజక వర్గంలోని 45,648 మహిళా సంఘ సభ్యులకు 30 కోట్ల 99 లక్షల 14 వేల 944 రూపాయలు వారి పొదుపు ఖాతాల్లో జమచేసినట్లు శాసనసభ్యులు వివరించారు. ఈ ప్రభుత్వం మహిళలకు ఎపుడూ అండగా ఉంటుందని, మహిళ సంఘాల అభ్యున్నతికి ప్రభుత్వం ఎల్లవేళల కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ వైశ్య ఛైర్మన్ అంధవరపు సూరిబాబు, శ్రీకాకుళం మండల పరిషత్ అధ్యక్షురాలు నిర్మలా శ్రీనివాస్, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ మెంటాడ వెంకట పద్మావతీ, మాజీ జిల్లాపరిషత్ ఛైర్మన్ ఎచ్చెర్ల సూరిబాబు, అంబటి శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ మూకళ్ల తాత బాబు, అల్లు లక్ష్మీనారాయణ, సాధు వైకుంఠ రావు, బరాటం నాగేశ్వరరావు, ముంజేటి కృష్ణ, పీస శ్రీహరి, గాంధీ, ఎండా రమేష్, వానపిల్లి రమేష్, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం



మర్రిపాలెం : వైయస్సార్ ఆర్ ఆసరా పథకంలో డ్వాక్ర మహిళలకు రెండవ విడత రుణ మాఫీ చేసిన నేపథ్యంలో ముక్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి జీవీఎంసీ 53 వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ పాలాబిషేఖం చేసారు . ఈమేరకు వైసీపీ వార్డు కార్యలయంలో గురువారం చేపట్టిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు . ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మహిళ పక్షపాతి అని, వైయస్సార్ ఆర్ ఆసరా, చేయూత, సున్నా వడ్డీ రుణాల వంటి మహిళల ఆర్థిక అభివృద్ధి తోడ్పడతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు ఈదుల రామరావు , రామాలక్ష్మి , ఎల్ .ఎన్ పాత్రో డ్వాక్రా మహిళలలు పాల్గొన్నారు

## నేడు ఎస్‌బిఐ మెగా లోన్ మేళా

శ్రీకాకుళం : భారతీయ స్టేట్ బ్యాంక్ శ్రీకాకుళం రీజియన్ వినియోగదారుల సౌకర్యార్థం శుక్ర వారం మెగా లోన్ మేళా నిర్వహిస్తోందని రీజనల్ మేనేజర్ తపోధన్ దేహారి తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు జిటి రోడ్ లో గల ఎస్బిఐ ప్రధాన శాఖ ఆవరణలో లోన్ మేళా కార్యక్రమం ఏర్పాటు చేశామని అని ఆయన పేర్కొన్నారు. పిఎం స్వనిధి, స్టార్ట్ అప్ ఇండియా, పిఎం జేజెబివై తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలకు అర్హులైన యువ పారిశ్రామికవేత్తలతో పాటు, అన్ని రుణ పథకాలకు సంభందించి మెగా మేళాలో మంజూరుకు చర్యలు చేపట్టామని తపోధన్ తెలిపారు. వై.యస్.ఆర్ చేయూత పథకం కింద రుణాలు మంజూరు చేయుటకు చర్యలు చేపట్టామని ఆయన అన్నారు. మెగా రుణ మేళా శుక్ర వారం ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందని, సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందని చెప్పారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. స్టార్ట్ అప్ కంపెనీ లకు రుణ సౌకర్యం కల్పిస్తున్నందున యువత ఆర్థికంగా బాటలు వేయుటకు మొదటి మెట్టు కాగలదని ఆయన పేర్కొన్నారు.

## క్విజ్ పోటీల వల్ల జ్ఞాపక శక్తి పెరుగుతుంది

ములగాడ : క్విజ్ పోటీల వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందని, విషయం స్పష్టంగా అర్థం అవు తుందని సీనియర్ అధ్యాపకులు ఇ.పి.యస్, భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో గురువారం బి.ఎ. విద్యార్థినులకు క్విజ్ పోటీలను ప్రారంభిస్తూ - క్విజ్ పోటీల వల్ల ప్రతి విషయం పట్ల సంపూర్ణ ఆవ గాహన ఏర్పడుతుందని, గందరగోళం తగ్గుతందని అన్నారు. దీని వల్ల బృందాలుగా పని చేయడం కూడా తెలుస్తుందని అన్నారు . అనంతరం ప్రభుత్వ పాలనా శాస్త్ర సూత్రాలు - సిద్ధాంతాల పై క్విజ్ పోటీని నిర్వహించారు. దీనికి మోడరేటర్ గా ప్రభుత్వ పాలనా శాస్త్ర అధ్యాపకురాలు వై. అనసూయ దేవి వ్యవహరించారు. వివిధ సిద్ధాంతాలు, సిద్ధాంత కర్తల జీవిత విశేషాలపై , వారు వ్రాసిన గ్రందాలపై విద్యార్థినులు సమాధానాలు చెప్పారు. క్విజ్ పోటీలో ప్రథమ స్థానాన్ని పావని, కె. సునీత, జి. శిరీష పొందగా, ద్వితీయ స్థానాన్ని ఎం. దుర్గా మాదురి , షేక్ సూర్జహాన్, వి. రచ్యుపొందారు. తృతీయస్థానాన్ని కర్రి కామేశ్వరి, కనక మహాలక్ష్మి, టి . కీర్తన, రమ్య కైవసం చేసుకున్నారు. వీరందరికి భాగ్యలక్ష్మి బహుమతు లను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## 2వ విడత ఆసరా రాష్ట్రంలో 6439 కోట్లు రూపాయలు

*- ఆసరా 2వ విడత జిల్లాకు 380.65 కోట్లు - నరసన్నపేట నియోజకవర్గానికి సుమారు 34.43 కోట్లు*

*- ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుంది - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్*



శ్రీకాకుళం/నరసన్నపేట : ప్రభుత్వం మహిళలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. నరసన్నపేట ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వైయస్ఆర్ ఆసరా పథకం ప్రారంభ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ , మహిళలు ప్రభుత్వ పథకాలు వినియోగించుకొని మరింత సాధికారత సాధించాలన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. సాధ్యమయ్యే రంగాల్లో యూనిట్లు ప్రారంభించి ఉన్నత స్థాయికి చేరాలని పిలుపునిచ్చారు. మహిళలకు అండగా ప్రభుత్వం ఉందని, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని మరింత అభివృద్ధికి ఉపయోగించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ జిల్లాలోని పది నియోజకవర్గాల్లో వైయస్ఆర్ ఆసరా కింద 380 కోట్లు, నరసన్నపేట నియోజకవర్గంలో 34 కోట్లు రూపాయలను లబ్ధిదారులు బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందన్నారు. నిత్యం ఆదాయం వచ్చే విధంగా ప్రభుత్వ పథకాలను వినియోగించాలని మహిళలకు సూచించారు. పారిశ్రామిక వేత్తలు గా మారాలని ఆయన సూచించారు. సచివాలయాలను మరింత బలోపేతం చేసి ప్రజలకు మరింత చేరువగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. వై.ఎస్.ఆర్. ఆసరా పథకం రెండవ విడత నిధులను స్వయం సహాయక సంఘాలు అప్పులలో కూరుకు పోయిన పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి 2019 ఏప్రిల్ 11 నాటికి ఉన్న అప్పు నిల్వలను నాలుగు దఫాలుగా మాఫీ చేస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చి, నవరత్నాలలో చేర్చడం జరిగింది. ఈ పథకం వల్ల గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాల్లోని పేద మహిళల ఆర్థిక పురోగతికి దోహదపడుతుంది. జిల్లాలోని 52,013 స్వయం సహాయక సంఘాలకు, అందులో గ్రామీణ ప్రాంతంలో 47,256 సంఘాలు ఉండగా, పట్టణ ప్రాంతంలో 4,757 సంఘాలు ఉన్నాయి. వీటిలోని 5,56,263 సంఘ సభ్యులకు రూ.1515.86 కోట్లు రుణం ఉండగా, గ్రామీణ ప్రాంతానికి సంబంధించి రూ.1364.81 కోట్లు కాగా, పట్టణ ప్రాంతానికి సంబంధించి రూ.151.06 కోట్లు ఉంది. నాలుగు దఫాలుగా చెల్లించుటకు ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి విడతగా 2020 సెప్టెంబర్ 11న రూ.377.17 కోట్లను మహిళా సంఘాల పొదుపు ఖాతాల్లో జమచేయడం జరిగింది. రెండవ విడతగా రూ.380.65 కోట్లను మహిళా సంఘాల ఖాతాలలో జమచేశారు. జిల్లాలోని 10 నియోజక వర్గాల్లోని ఎస్.హెచ్.జిలకు రెండవ విడతలో 380 కోట్ల 65 లక్షలు జమచేయడం జరిగింది.

ఆమదాలవలస నియోజక వర్గంలో 4,394 ఎస్.హెచ్.జిలలో 46,600 సభ్యుల ఖాతాల్లో రూ. 30,83,67,349/-లు, ఎచ్చెర్ల నియోజక వర్గంలోని 6,765 ఎస్.హెచ్.జిలలో 74,373 సభ్యుల ఖాతాల్లో రూ. 59,64,62,574/-లు, ఇచ్ఛాపురం నియోజక వర్గంలోని 5,860 ఎస్.హెచ్.జిలలోని 64,304 సభ్యుల ఖాతాల్లో రూ.41,03,87,028/-లు. నరసన్నపేట నియోజక వర్గంలోని 5,128 ఎస్.హెచ్.జిల్లోని 54,588 మంది సభ్యుల ఖాతాల్లో రూ.34,43,12,640/-లు, పాలకొండ నియోజక వర్గంలోని 4,506 ఎస్.హెచ్.జిల్లోని 47,979 మంది సభ్యుల ఖాతాల్లో రూ.30,50,48,677/-లు, పలాస నియోజక వర్గంలోని 4,891 ఎస్.హెచ్.జిల్లోని 51,917 మంది సభ్యుల ఖాతాల్లో రూ. 35,43,59,063/-లు, పాతపట్నం నియోజక వర్గంలోని 4,507 ఎస్.హెచ్.జిల్లోని 47,457 మంది సభ్యుల ఖాతాల్లో రూ. 25,79,60,411/-లు, రాజాం నియోజక వర్గంలోని 5,168 ఎస్.హెచ్.జిల్లోని 54,546 మంది సభ్యుల ఖాతాల్లో రూ.39,34,51,422/-లు, శ్రీకాకుళం నియోజక వర్గంలోని 5,300 ఎస్.హెచ్.జిల్లోని 56,045మంది సభ్యుల ఖాతాల్లో రూ.43,93,02,576/-లు, టెక్కలి నియోజక వర్గంలోని 5,494 ఎస్.హెచ్.జిల్లోని 58,436 మంది సభ్యుల ఖాతాల్లో రూ. 39,66,82,470/-లు జమ చేశారు. ఈ సందర్భంగా ఆసరా చెక్కును మహిళలకు లాంఛనంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, పొందర కార్పొరేషన్ చైర్మన్ రమణ,జడ్పీటీసీ సభ్యురాలు చింతా అన్నపూర్ణ, జిల్లా , ఆసరా జెసి ఆర్. శ్రీరాములు నాయుడు, డిఆర్డిఎ పిడి శాంతి శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

### హెల్త్ హబ్స్ లో అత్యాధునిక వైద్యం అందించే ఆసుపత్రులు ఏర్పాటు

సమీక్షలో కొత్తగా నిర్మిస్తున్న 16 మెడికల్ కాలేజీలు, పి.హెచ్ సిలు, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్, అంబులెన్స్ సర్వీసులుపై దృష్టి పెట్టారు. ఆరోగ్యశ్రీ నుంచి రిఫరల్ ఆసుపత్రులు, 108 సిబ్బంది నుంచి ఆరోగ్యమిత్రల వరకు సమాచారమంతా వార్డు గ్రామ సచివాయాలకు చేరుతుందని అన్నారు. హెల్త్ కార్డులో వ్యక్తి ఆరోగ్య వివరాలన్నీ బద్రపరచడం జరగుతుందని బ్లడ్ గ్రూపు నుండి గతంలో చేయించుకున్న చికిత్సలు, మందులు వివరాలన్నీ పొందుపరుస్తారని తెలిపారు. వివరాలు బద్రపరచడం ద్వారా మళ్లీ, మళ్ళీ టెస్టులు చేయించుకోవాల్సిన అవసరం ఉండదని పేర్కోన్నారు. ఎక్కడైనా తక్షణమే వైద్యం అందుతుందని పేదలకు ఈ హెల్త్ కార్డులు వరం కానున్నాయని అన్నారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయని ఈ నెల 12న రాష్ట్ర ప్రబుత్వం తరుపున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని అన్నారు. అమ్మవారి కృపా కటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపైనా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. పరమపవిత్రమైన దేవీనవరాత్రి ఉత్సవాలు దేశ వ్యాప్తంగా గురువారం నాడు ఘణంగా ప్రారంభమయ్యాయని అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించే ఈ శరన్నవరాత్రుల ద్వారా ప్రజలు ఆయురారోగ్యాలతో. సుఖసంతోషాలతో వర్దిల్లాలని అన్నారు. దేశ వ్యాప్తంగా 77వేల మెగావాట్ల సామర్ద్యం గల ధర్మల్ కేంద్రాలు బొగ్గు కొరతతో నిలిచిపోయే ప్రమాదాన్ని ఎదుర్కోంటున్నాయని ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కోల్ మైన్స్ త్రవ్వకాలకు అంతరాయం ఏర్పడిందని అన్నారు. వాస్తవానికి 14 రోజులు నిల్వలు ఖచ్చితంగా ఉండాలని కేంద్ర ప్రబుత్వం తక్షణమే స్పందించి ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేసారు. జాతీయ సీనియర్ అర్చరీ ఛాంపియన్ షిప్ లో మన రాష్ట్రానికి చెందిన క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖ రెండు స్వర్ణ పతకాలు సాధించడం గర్వంగా ఉందని. పెట్రోలియం స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డుకు ప్రాతినిధ్యం వహిస్తున్న జ్యోతి సురేఖ కాంపౌండ్ వ్యక్తిగత ర్యాంకింగ్ రౌండ్, ఒలింపిక్ రౌండ్ లో విజేతగా నిలవడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని అన్నారు. రసాయన శాస్త్రంలో నూతన డ్రగ్స్ కనుగొన్నందుకు మరియు సోలార్ సెల్ కాంతి స్వాదీనం చేసుకోగల అణువులు తయారుచేసినందుకుగానూ నోబెల్ బహుమతి అందుకున్న శాస్త్రవేత్తలు బెంజమిన్ లిస్ట్, డేవిడ్ మాక్ మిలన్ లను ట్విట్టర్ వేదికగా శుబాభినందనలు తెలియజేసారు. ఈ పరిశోధన ఫార్మా మరియు గ్రీన్ ఎనర్జీ రంగాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని భవిష్యత్ లో ఆయారంగాలలో విప్లవాత్మక మార్పులకు దోహదపడుతుందని అన్నారు. ప్రబుత్వ ఆసుపత్రులలో ప్రసవించిన బాలింతలకు దేశంలో ఎక్కడా లేని విధంగా జగన్ గారి ప్రభుత్వం కేంద్ర నిధులతో కలిపి రూ.11 వేల ఆర్దిక సహాయం అందిస్తోందని పేర్కోన్నారు. సాధారణ డెలివరీలు ప్రోత్సహించడంతో పాటు తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రబుత్వ ద్యేయమని అన్నారు. రమ, పౌష్టికాహారం, వ్యాక్షిన్లు అన్నీ ఉచితమేనని అన్నారు. ప్రతిపక్షపార్టీ వాస్తవాలను తొక్కిపెట్టి ఎంతగా తప్పుడు ప్రచారం చేసినా అది నిలబడదన్నారు . ఏపీ ప్రభుత్వం పంపిణీ చేసిన డిక్షనరీల విషయంలోనూ అదే జరిగిందని వెల్లడించారు. ఆక్స్ ఫర్డ్ డిక్షనరీ ద్వారా ప్రభుత్వం మత ప్రచారం చేస్తున్నదంటూ నాలుగు రోజులు అసత్య ప్రచారం చేసి తర్వాత తోక ముడిచారని ప్రతిపక్షవపార్టీపై ఆయన మండి పడ్డారు.

### ఏపీలో కొత్తగా 643 కరోనా కేసులు.. 8 మరణాలు

తెలిపింది. కొవిడ్ వల్ల ప్రకాశంలో ముగ్గురు, కృష్ణాలో ఇద్దరు చనిపోగా.. గుంటూరు, విశాఖ, పశ్చిమ గొదావరి జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 2,86,12,576 నమూనాలను ఆరోగ్య శాఖ పరీక్షించింది.

### దుర్గమ్మను దర్శించిన గవర్నర్ దంపతులు

మల్లాది విష్ణు, ఆలయ పాలక మండలి ఛైర్మన్ పైలా సోమినాయుడు, ఈవో భ్రమరాంబ స్వాగతం పలికారు. దర్శనం అనంతరం గవర్నర్ మీడియాతో మాట్లాడుతూ, దసరా మొదటి రోజున దుర్గమ్మను దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందాలని, కరోనాను ప్రపంచం నుంచి దూరం చేయాలని అమ్మవారిని కోరుకున్నానని గవర్నర్ తెలిపారు.

### జిల్లా ఆర్థికాభివృద్ధికి బ్యాంకులే కీలకం

కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 'ఆసరా' పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నారని బ్యాంకులు వీరికి ఇతోధికంగా సహకరించాలన్నారు. సహకరించాలన్నారు. జిల్లాలో నాబార్డ్ చేపడుతున్న కార్యక్రమాలను గూర్చిన కరదీపికను విడుదలచేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్లుఎం.వేణుగోపాల రెడ్డి, పి.అరుణ్ బాబు, కృనా కుమారి పి.డి. డి.ఆర్.డి.ఎ. విశ్వేశ్వరరావు, వ్యవసాయ శాఖ జెడి లీలావతి, మత్స్య శాఖ జెడి లక్ష్మణరావు, పశుసంవర్ధక జెడి రామకృష్ణ ఉద్యానవన శాఖ డిడి గోపీనాథ్, పరిశ్రమల శాఖ డి. ఎం.రామలింగరాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనాథ్ ప్రసాద్ వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట



పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలను పారదర్శకంగా నూటికి నూరు శాతం అందజేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 23 రకాల పథకాలు ప్రస్తుతం అమలు జరుగుతున్నా యన్నారు. ఈ పథకాలు ద్వారా ప్రతి కుటుంబం సంవత్సరానికి 50 వేల నుండి లక్ష రూపాయల వరకు లబ్ది పొందుతున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విదంగా సంక్షేమ కేలండరును అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి అని కొనియాడారు. ఆడపిల్ల సంరక్షణకై దిశ చట్టాన్ని పెట్టి మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. జగనన్న విద్యాకానుక కిట్ అన్ని ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నారన్నారు.

జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తున్నారన్నారు. రెండవ విడత వై.ఎస్.ఆర్ ఆసరా క్రింద 63,991 ఎస్.హెచ్.జి గ్రూపులకు రూ.470 కోట్లు వారి ఖాతాలలో నేరుగా జమ అవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా చెక్కును రాష్ట్ర మంత్రితో కలిసి అందజెసారు. నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మాట్లాడుతూ జి.వి.ఎం.సి పరిధిలో సుమారు 22వేల పొదుపు సంఘాలు సుమారు రూ 156 కోట్ల ఆర్దిక లబ్ది పొందుతున్నారన్నారు. స్వయం సహాయక సభ్యులు తరుపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలను తెలియజేసికుంటున్నామన్నారు. విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి.సత్యన్నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న నవరత్నాలులో భాగంగా అన్ని వర్గాల మహిళలు, వృద్దులకు పలు సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండే విదంగా పరిపాలిస్తున్నారని, ఆయన పరిపాలనలో తాను భాగస్వామ్యం అవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్పర్సన్ అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ మహిళా సంఘాలకు ముందుగానే దసరా పండుగ వచ్చిందని మన ప్రియతమల ముఖ్యమంత్రి మహిళలు అప్పులు బారిన పడకుండా వారిని లక్షాదికారులుగా చేసేందుకు స్వయం శక్తితో ఉపాధి కల్పిస్తున్నారని ఈ పథకాలను ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు కన్నబాబురాజు, తిప్పల నాగిరెడ్డి, అదీప్ రాజు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, కార్పోరేటర్లు, పలు కార్పోరేషన్ చైర్మన్ లు, అధిక సంఖ్యలో ఎస్.హెచ్.జి. గ్రూపు సభ్యులు హాజరైయారు.

## న్యాయవాద వృత్తిలో నైతిక విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలి

### డిఎస్ఎల్ఏ సభ్యులు కుప్పిలి మురళీధర్




ఆంధ్రవిశ్వవిద్యాలయం : న్యాయవాద వృత్తిలో నైతిక విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, న్యాయవాది కుప్పిలి మురళీధర్ అన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవాలలో భాగంగా ఏయూ న్యాయ కళాశాలలో నిర్వహిస్తున్న సదస్సుల్లో గురువారం ఆయన సామాజిక బాధ్యత, వృతిలో విలువలు, విపత్తు చట్టాలు అంశాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ న్యాయవాదులు సోషల్ ఇంజనీర్స్‌గా నిలుస్తారన్నారు. సమాజంలో జరుగుతున్న అంశాలు, మార్పులపై విద్యార్థులు అవగాహన కలిగిఉండాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పులను నిరంతరం గమనిస్తూ, అధ్యయనం చేయాలన్నారు. జ్ఞానంతో సుసంపన్నం కావాలని సూచించారు. నిరంతర అభ్యాసకులుగా విద్యార్థులు నిలవాలని తెలిపారు. వృత్తిలో హుందాగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.కె.వి.బి కృష్ణ, న్యాయ కళాశాల ప్లేస్‌మెంట్ అధికారిణి ఆచార్య సీతామాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ వాయిదా పడిన రాచపల్లి పేరెంట్స్ కమిటీ ఎన్నిక

మాకవరపాలెం : మాకవరపాలెం మండలం రాచపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల పేరెంట్స్ కమిటీ ఎన్నిక మళ్లీ వాయిదా పడింది. గత నెల 22న రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ కమిటీ ఎన్నికలను ప్రభుత్వం నిర్ణయించింది. అప్పుడు వైసీపీకి చెందిన తల్లిదండ్రులు హాజరుకాకపోవడంతో రాచపల్లి పేరెంట్స్ కమిటీ ఎన్నికను అధికారులు వాయిదా వేశారు. బుధవారం పాఠశాల పేరెంట్స్ కమిటీ ఎన్నిక నిర్వాహణకు అధికారులు ఏర్పాట్లు చేశారు. టిడిపి బలపరుస్తున్న అభ్యర్థులు గెలుపొందు తారని భావించిన అధికారులు మళ్లీ ఈ ఎన్నికను వాయిదా వేసినట్లు ఎంపిటిసి రుత్తల యర్రాపాత్రుడు ఆరోపించారు. వారం రోజుల తర్వాత సీక్రెట్ ఓటింగ్ ద్వారా ఎన్నిక నిర్వహిస్తామని అధికారులు పేర్కొన్నారు. కాగా ఎరకన్నపాలెం పాఠశాలకు నిర్వహించిన పేరెంట్స్ కమిటీ ఎన్నికలో వైసిపి బలపరిచిన అడిగర్ల వరలక్ష్మి కమిటీ చైర్మన్‌గా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు.

# అందుబాటులో మరో ఆక్సిజన్ ప్లాంట్

## రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం : రిమ్స్ సర్వజన ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న ఆక్సిజన్ ప్లాంటుతో పాటు మరో ఆక్సిజన్ ప్లాంట్ అందుబాటులోకి వచ్చిందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రెవిన్యూ మరియు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల మంత్రి ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. గురువారం రిమ్స్ బోధన ఆసుపత్రిలో సుమారు 60 లక్షల రూపాయల ఖర్చుతో నిమిషానికి 20వేల లీటర్ల సామర్థ్యం గల లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంటును ఉపముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. తదుపరి రిమ్స్ లో నూతనంగా నిర్మించిన 50 పడకల చిన్నపిల్లల వార్డును ఉపముఖ్యమంత్రి ప్రారంభించారు. కోవిడ్ థర్డ్ వేవ్ ను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు చేసిన ఏర్పాట్లపై ఉపముఖ్యమంత్రి ప్రశంసించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ కోవిడ్ కష్టకాలంలో రిమ్స్ అందించిన సేవలు నభూతో న భవిష్యత్ అని కొనియాడారు. గతంలో కార్పొరేట్ సామాజిక బాధ్యతతో ఎన్.ఎస్.ఎల్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన ప్లాంటును ప్రారంభించు కోవడం జరిగిందని, ఇపుడు పి.ఎం.కేర్స్ నిధులతో రాష్ట్ర ప్రభుత్వం సౌజన్యంతో 20 కిలో లీటర్ల మరో ఆక్సిజన్ ప్లాంటును ఏర్పాటుచేసుకున్నట్లు గుర్తుచేసారు. ఆక్సిజన్ విషయంలో ప్రభుత్వ ఆసుపత్రిలో భవిష్యతులో ఎటువంటి కొరత ఉండబోదని తెలిపారు. విద్య, వైద్యం విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రాధాన్యతను ఇస్తుందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సేవలతో పాటు ఆధునిక వైద్య సదుపాయాలను ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ వైద్య సేవలను ప్రజలు అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. కోవిడ్ థర్డ్ వేవ్ ను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని వసతులను ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిద్ధం చేసినట్లు చెప్పారు. రిమ్స్ సర్వజన ఆసుపత్రిలో 900 బెడ్లను సిద్ధం చేయడం జరిగిందని, థర్డ్ వేవ్ పిల్లలపై ప్రభావం చూపుతుందన్న నేపథ్యంలో పిల్లల కోసం ప్రత్యేక వార్డుతో పాటు ప్రత్యేకంగా 50 బెడ్లను సిద్ధం చేసినట్లు ఉపముఖ్యమంత్రి వివరించారు. ఈ ఆక్సిజన్ ప్లాంటు ఏర్పాటుతో ఏకకాలంలో 800 మందికి ఆక్సిజన్ సరఫరా చేసేందుకు వీలుకలుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో సకల సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని అన్నారు. కోవిడ్ తరుణంలో జిల్లా ప్రధాన కేంద్రం ఆసుపత్రితో పాటు ఏరియా ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆసుపత్రులలో మరిన్ని సౌకర్యాలను ఏర్పాటుచేసుకోవడం జరిగిందని తెలిపారు. తొలుత రిమ్స్ బోధనాసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఆయన క్యాజువాలిటీ ఎదుట పారిశుధ్య నిర్వహణ తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసారు. తక్షణమే ఏజెన్సీకి నోటీసులు జారీచేయాలని ఉపముఖ్యమంత్రి సంబంధిత అధికారులకు ఆదేశించారు. కాలువలలో చెత్త వేయడం, డస్ట్ బిన్ లు దుర్వినియోగం పట్ల ప్రశ్నలు వేసిన ఉపముఖ్యమంత్రి పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. తదుపరి అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న రోగులను, అయా వార్డులను తనిఖీ చేసి, రోగుల క్షేమ సమాచారాలు, వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు, అందుబాటులో ఉండాల్సిన వైద్యుల వివరాలపై ఆర్.ఎం.ఓను ఆరా తీసిన ఆయన ప్రభుత్వం మెరుగైన వైద్యం కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని, ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులు అందిస్తున్న సేవలు అందిపుచ్చుకునేలా చర్యలు తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. స్థానిక శాసనసభ్యులు ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి ధనాన్ని వృధా చేసుకోరాదని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న మెరుగైన వైద్యం, వైద్య సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సేవల వలన వ్యయాన్ని తగ్గించుకోవాలని సూచించారు. కోవిడ్ మొదటి విడత , రెండవ విడతలో ప్రభుత్వ వైద్యులు రోగులకు మంచి సేవలు అందించారని అన్నారు. కరోనా థర్డ్ వేవ్ ను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సకల సౌకర్యాలు ఏర్పాటుచేయడం పట్ల శాసనసభ్యులు హర్షం వ్యక్తం చేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్, సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్, రిమ్స్ సూపరింటెండెంట్ డా. పరశురామ్, ఆర్.ఎం.ఓ డా. హేమంత్, ఆసుపత్రి సిబ్బంది తహశీల్దార్ వెంకటరావు, ఉప తహశీల్దార్ యస్.సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## మాస్టర్ ప్లాన్ ముసాయిదాపై ప్రజాభిప్రాయాలు, అభ్యంతరాల పై విఎంఆర్‌డిఏ తీసుకున్న నిర్ణయాలపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని మనవి...



విశాఖపట్నం : విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ(విఎంఆర్‌డిఏ) 2041 మాస్టర్ ప్లాన్ ముసాయిదా ప్రకటించి ప్రజల నుండి అభ్యంతరాలు స్వీకరించింది. ఈ ముసాయిదా మాస్టర్ ప్లాన్‌పై సుమారు 10 వేలమందికి పైగా అభ్యంతరాలు, సూచనలు వ్రాతపూర్వకంగా తెలియజేసారు. వీటిపై గత రెండు నెలల నుండి క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేస్తున్నట్లు తెలియజేసారు. ప్రజల అభ్యంత రాలు, సూచనలపై పరిశీలన అనంతరం మాస్టర్ ప్లాన్ ఆమోదానికి ముందు మరొక సారి ప్రజలు యిచ్చిన అభ్యంతరాలు, సూచనలపై ప్రజల నుండి అభిప్రాయాలు స్వీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. విఎంఆర్‌డిఏ మాస్టర్ ప్లాన్-2041 రాబోయే 20 ఏళ్ళకు సంబంధించిన బృహత్ ప్రణాళిక. 4873 చ॥కిమీ పరిధిలో ఉంది. 4.07 మిలియన్ జనాభా ఉంది. ప్రతి చదరపు కిలోమీటర్‌కు జనసాంద్రత 819 మంది ఉన్నారు.

ఇది దేశం యొక్క సాంద్రత 382, రాష్ట్ర జనసాంద్రత 308ల కన్నా మూడురెట్లు అధికంగా ఉంటుంది. నాలుగు మున్సిపల్ పట్టణాలు, నగరాలు, 896 గ్రామాలు ఉన్నాయి. 35 వ్యవసాయ మండలాలు ఉన్నాయి. 41 శాతం శ్రామిక జనాభా ఉంది. విస్తారమైన సముద్ర తీరప్రాంతంతో పాటు వలసలు తీవ్ర స్థాయిలో ఉన్న ప్రాంతం కూడా ఈ రీజియనే. ఈ ప్రత్యేకతల దృష్ట్యా ప్రజల అభ్యంతరాలు, సూచనలపై విఎంఆర్‌డిఏ తీసుకున్న నిర్ణయాల ముసాయిదాను ప్రజాభిప్రాయ సేకరణ కొరకు పబ్లిక్ డొమైన్ పెట్టాలని కోరుచున్నాం.

ఇప్పుడు గ్రామపంచాయితీ, జిల్లా, మండల పరిషత్‌లకు ఎన్నికలు జరిగి ప్రజాప్రతినిధుల వ్యవస్థ ఏర్పడింది. అలాగే జివిఎంసితో పాటు ఇతర మున్సిపాలిటీల్లో కూడా ఎన్నికైన పాలకమండళ్ళు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో విఎంఆర్‌డి-2041 మాస్టర్‌ప్లాన్ ఆమోదానికి ముందు ప్రత్యేకంగా వీరినుండి కూడా అభిప్రాయాలు సేకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

జోనింగ్ విధానంలో అనేక మార్పులు ప్రతిపాదనలు చేశారు. కొన్ని ప్రతిపాదనలు ప్రజలకు తీవ్రనష్టం చేకూరుస్తాయి. అలాగే విఎంఆర్‌డిఏ పరిధిలో మొత్తం 8 జోనల్ డెవలప్‌మెంట్ ప్రణాళిక (జెడ్‌డిపి)లు ప్రకటించారు. వీటికి క్షేత్రస్థాయిలో అభివృద్ధి ప్రణాళికలు లేవు. కేవలం పెద్ద పెద్ద రోడ్లు మాత్రమే పేర్కొన్నారు. మాస్టర్‌ప్లాన్ ఆమోదానికి ముందే జోనల్ డెవలప్‌మెంట్ ప్రణాళికల ముసాయిదాలను గ్రామపంచాయితీల నుండి జివిఎంసి వరకు ఎన్నికైన ప్రజా కన్సిల్స్‌లో చర్చకు పెట్టాలి. ప్రజల నుండి అభ్యంతరాలు, సూచనలు స్వీకరించాలి. ఆ తరువాత సమగ్రంగా విఎంఆర్‌డిఏ-2041 మాస్టర్‌ప్లాన్‌కు తుది రూపం యిచ్చి ప్రకటిస్తే ప్రజలకు, ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడు తుందని భావిస్తున్నాము.

## గీతంలో మొదలైన ప్రాంగణ నియామకాల సందడి

### *టిసిఎస్ కు 205 మంది విద్యార్థుల ఎంపిక*

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రాంగణ నియామకాల సందడి ప్రారంభమైంది. ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరంలోకి ప్రవేశించిన విద్యార్థులకు గత కొద్ది రోజులుగా ఆన్‌లైన్ విధానంలో జరుగుతున్న ప్రాంగణ నియామకాలలో విద్యార్థులు సత్తాను చాటారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరంలోకి ప్రవేశించి ఇంటివద్దనుంచే కోర్సు అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రాంగణ నియామకాలు నిర్వహిస్తున్న ప్రముఖ కంపెనీ ఐటి సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) జాతీయ స్థాయిలో టిసిఎస్ నేషనల్ కాలిఫికేషన్ టెస్ట్ (ఎన్‌క్యుటి) పేరిట ఉద్యోగ అర్హత పరీక్షను నిర్వహించి 205 మంది విద్యార్థులను ఎంపిక చేసిందని గీతం కెరీర్ సర్వీసెస్ డిప్యూటీ డైరక్టర్ ప్రవీన్ సైవాల్ గురువారం తేది:07-10-2021న తెలిపారు. టిసిఎస్ డిజిటల్ 76 మందది విద్యార్థులు రూ.7 లక్షల రూపాయల వార్షిక వేతనంతో ఎంపిక కాగా, టిసిఎస్ నింజాకు 129 మంది విద్యార్థులు రూ.3.36 లక్షల రూపాయల వార్షిక వేతనంతో ఎంపికయ్యారని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులు టిసిఎస్ సంస్థలో సరికొత్త సాంకేతిక అంశాలపై ముఖ్యంగా సైబర్ సెక్యూరిటీ, మెషెన్ లెర్నింగ్, బిగ్‌డేటా, క్లౌడ్‌కంప్యూటింగ్, కృత్రిమమేధకు సంభంధించిన ప్రాజెక్టులలో పనిచేసే అవకాశం లభించనున్నదని ఆయన పేర్కొన్నారు. కరోనా సమయంలో ఇంటి వద్ద ఉన్న తమకు గీతం అందిస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాలు ప్రాంగణ నియామకాలలో ఎంపిక అవ్వడానికి ఎంతో ఉపయోగపడ్డాయని టిసిఎస్ డిజిటల్‌కు ఎంపికైన విద్యార్థులు తెలిపారు.

ఇటీవలే ఎడోబ్ కంపెనీ రూ.41 లక్షల రూపాయల వార్షిక వేతనంతో గీతం విద్యార్థినిని ఎంపిక చేయగా ప్రముఖ కంపెనీ డెల్లాయిట్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 48 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఎంపికయ్యారు. విద్యార్థులను పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా పలు శిక్షణ కార్యక్రమాల ద్వారా సిద్ధం చేస్తున్నట్లు గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరక్టర్ సి.ఎ.శ్రీరామ్ వెల్లడించారు. మరి కొన్ని కంపెనీలు త్వరలో ప్రాంగణ నియామకాలు నిర్వహించనున్నాయని ఆయన తెలిపారు. కాగా ఎంపికైన విద్యార్థులను గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వరియార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ అభినందించారు.

## ఎంపీపీ రాజేశ్వరిని సత్కరించిన టైలర్స్ సంఘం



దేవరాపల్లి : మండల పరిషత్ అధ్యక్షురాలుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కిలపర్తి రాజేశ్వరిని స్థానిక మహేశ్వరి టైలర్స్ సంఘం సభ్యులు సత్కరించారు. మండల కేంద్రం దేవరాపల్లిలో గురువారం టైలర్స్ సంఘం సమావేశం సంఘ అధ్యక్షులు ఉప్పు శంకర్రావు అధ్యక్షతన జరిగింది. అనంతరం ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరిని దుశ్శాలువతో సత్కరించి, అభినందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అభివృద్ధి తో పాటు టైలర్స్ జీవనోపాధి పై దృష్టి సారించి తమ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఇంజరపు శ్రీనివాస్, సహాయ కార్యదర్శి జె. ప్రసాద్ కోశాధికారి టి. గణేష్ సంఘ సభ్యులు దేవి, కొండమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు గుండెపోటు సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు పై శిక్షణ




భీమునిపట్నం: స్థానిక ఎస్ ఓ ఎస్ విలేజ్ కుటుంబ బలోపిత కార్యక్రమం ద్వారా ప్రథమ చికత్స శిక్షణా కార్యక్రమం గురువారం స్థానిక తోటవీదిలో సుమారు 120 మంది మహిళలకు గుండెపోటు సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు అలాగే కుక్కకాటుకు ,పాముకాటుకు తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి

రెడ్ క్రాస్ సొసైటి ఎక్జిక్యూటివ్ మేంబర్ డాక్టర్ మహమ్మధ్ రహీమ్ తుల్లా ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ పదిహేను నిమిషాలు యోగా తో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొంద గలమని అన్నారు. అన్ని ప్రమాదాలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రథమ చికిత్స ద్వారా చిన్న చిన్న వ్యాధులను జ్వరం, జలుబు, వాటి నుండి ఉపసమనం పొందగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం

ఇన్ ఛార్జ్ కె దుర్గ రాజు ,కో ఆర్డినేటర్ వి సత్యనారాయణ, మరియు యాని మేటర్లు పాల్గొన్నారు.

## అలరించిన నరేంద్ర

# మోదీ పోటో ప్రదర్శన

భీమునిపట్నం : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి 20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంలో ఆయన జన్మదినం సెప్టెంబర్ 17 వ తారీఖు నుండి అక్టోబర్ 07 వ తారీఖు వరకు 20 రోజులు పాటు సేవా సమర్పణ పేరుతో వివిధ కార్యక్రమాలను చేపట్టాలని జాతీయ స్థాయిలో పార్టీ పిలుపునివ్వడంతో గురువారం ఆనంద పురం భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఫొటో ఎగ్జిబిషన్ నిర్వహించారు. మోదీ జీవిత విశేషాలను సంపూర్ణంగా తెలియజేసే ఈ పోటో ప్రదర్శన కార్యక్రమాన్ని , గురించి మాట్లాడుతూ, , ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, జీవిత చరిత్రను వివరిస్తూ, మాట్లాడారు.ముఖ్య అతిథిలుగా విచ్చేసిన మాజీ రాష్ట్ర, ఎస్సీ,మోర్చా, ప్రధాన కార్యదర్శి

కె ఎన్ పి చక్రవర్తి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో జన్మించి అసాధారణ స్థాయికి ఎదిగిన మోదీ జీవితం ప్రపంచానికే ఆదర్శ మని, అన్నారు.

వారి యొక్క జీవితాన్ని తెలియజేసే ఈ పోటో ప్రదర్శన ఎగ్జిబిషన్ కార్యక్రమంలో,ఆనందపురం, మండల%శీ%లో ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి ఆనందపురం మండల పార్టీ అధ్యక్షుడు మీసాల రాము నాయుడు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు,జిల్లా బిజేపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి, పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్,ఆనందపురం గృహ సంపరక్,ఉప్పాడ అప్పారావు, రాష్ట్ర బిల్డర్స్ కన్స్ట్రక్షన్ సభ్యులు కోరాడ శంకర రావు, అనకాపల్లి పార్లమెంటు జిల్లా కార్యదర్శి, గొర్ల రామ నాయుడు, జిల్లా యస్ సి మొర్చా అధ్యక్షులు కోడూరు సంజీవ రావు, జిల్లా మత్స్యకార సెల్ సమన్వయకర్త వాసుపల్లి శ్రీహరి, విశాఖ జిల్లా కిసాన్ మోర్చా,కార్యదర్శి, బుత్తల రాజు, ఆనందపురం మండల ప్రదాన కార్యదర్సులు, జీ. వెంకటరావు, ఆర్. గోవిందరావు, మండల ఎస్.ఎస్సి. మెర్చా అధ్యక్షులు, మల్లరపుకృష్ణ, బంగారి, యువ మెర్చ అధ్యక్షులు, కాకర రాము, మండల కార్యవర్గ సభ్యులు,కాశీ,నిమ్మకాయల అప్పలరాజు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## పురాతత్వాన్ని తవ్వితీద్దాం

భారతీయత అంటే భిన్న సంస్కృతుల, తాత్త్విక ధారల సమ్మేళనం, సహజీవనం అనేది మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రబోధం. 'మహాయాన సంప్రదాయాలలో విగ్రహారాధన, అవతారతత్వం, పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు చోటుచేసుకున్నవి. ఆదిశంకరుల గురువైన గౌడపాదాచార్యులు బౌద్ధ సంప్రదాయంచే ప్రభావితులైనట్లుగా చెప్పబడుట సువిదితాంశమే. ఆయన బుద్ధుడిని హైందవావతారంగా గుర్తించి ప్రస్తుతించారు... బౌద్ధ, జైన, హిందూ సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు చిరకాల సహజీవనం జరిపి ఎన్నెన్నో ఆదానప్రదానాలకు లోనైనవి.. ఆదిశంకరుల అనంతర కాలంలో బౌద్ధ జైనమతాలు రక్తపాత రహితంగా హిందూమత సంప్రదాయాలతో సమరసమైపోవడం కూడా ఒక అద్భుతావహ అనుభవము. అలాగే ఇస్లాం, క్రీస్తు, పారశీక మతాలు భారతీయతను సంతరించుకున్నవి... భాషా, ప్రాంత, మతమూలకమైన భావ వైవిధ్యాన్ని సమన్వయపరచి జాతీయ సమైక్యతలో వినియోగపడే దిశలో వాటిని మలుచుకునే ప్రక్రియ ఈ దేశానికి అనాది నుండి అలవడిందే' అని పీవీ వివరించారు. 'అనేక చారిత్రకాంశాలపై భిన్నాభిప్రాయాలున్నాయి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు... సింధులోయకు చెందే హరప్పా మొహంజదారో సంస్కృతి ద్రావిడులకు చెందినదా, ఆర్యులదా అంటూ వాదవివాదాలిప్పటికీ కొనసాగుతున్నవి' అని వివరిస్తూ- భారతీయ ప్రాచీనాంశాలపై విస్తృత పరిశోధనలు జరగాలని పీవీ సూచించారు.

మానస సరోవర యాత్ర తొలి బృందంలో పీవీ నరసింహారావు సోదరుడు మనోహర్‌రావు కూడా ఉన్నారు. ఈ పర్యటన అనంతరం ఆయన రాసిన 'కైలాస దర్శనం' పుస్తకానికి పీవీ రాసిన ముందు మాట.. కైలాస మానస సరోవర యాత్రను గురించిన ఈ గ్రంథంలో భారతీయ ప్రాచీన సంస్కృతికి చెందిన కొన్ని ముఖ్యాంశాల వివరణకు పూనుకొనడం జరిగింది. హిమాలయ మేరు పర్వతాలు, గంగా, యమునా, సింధూ నదులు, హిందూ దేవీ దేవతా గాథలకు చెందే పలు ప్రదేశాలు, అనేక ఋషుల ఆశ్రమ కేంద్రాలు, హిమాచల పరిసరాలలోని ఎన్నో పవిత్ర స్థలాలు పేర్కొనబడ్డాయి. వైదిక సంస్కృతి, జైన, బౌద్ధ సంస్కృతి, పౌరాణిక సంస్కృతి అనే మూడు శాఖలు కూడా భారతదేశానికి చెందినవే. ఈ మూడు సంస్కృతులు కూడా విశ్వవ్యాప్తంగా ప్రభావం వేసినవి. మానవ నాగరికతా వ్యాప్తికి అసాధారణ పాత్ర వహించినవి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు. ఈ సుదీర్ఘ వివాదంపై ఇతోధిక పరిశోధన కావలసి వుంది.

గత రెండు శతాబ్దాలలో పాశ్చాత్య విద్వాంసుల ఆధిక్యత మన విజ్ఞాన విద్యారంగాలలో విరివిగా కొనసాగినది. ఆ ప్రభావం నేటికీ కొనసాగుతూనే ఉంది. విదేశీ పరిపాలనలో, సంస్కృతీ విజ్ఞానరంగాలలో కొన్ని నియంతృత్వ ధోరణులు అమలైనవి. దివ్య జ్ఞాన సమాజానికి చెందిన మేడం బ్లావెట్స్కీ, అనీ బిసెంటు, మిస్టర్ జడ్జిలాంటి వారు తమకు విశ్వాంతరాళాల నుంచి కుతుమి, మోర్యాయనే (బౌద్ధ) దివ్యాత్మల నుంచి దివ్య సందేశాలు వస్తుంటాయని చెపితే, నిజమే కాబోలుననుకొని విశ్వసించినవారు అనేకులున్నారు. తుదకు అదంతా బూటకమని కీ.శే.జిడ్డు కృష్ణమూర్తిగారు ఖండించిన విషయం సువిదితాంశమే. బ్రిటీషు హయాంలో ఇలాంటి ఉదంతాలు అనేకం జరిగినవి.

# బిల్డర్ల నిర్లక్ష్యం...గాలిలో కలసిపోతున్న ప్రాణాలు

## భవనంపై నుండి జారీ పడి వ్యక్తి మృతి

**నిర్మాణంలో వున్న భవనంపై నుండి జారీ పడి వ్యక్తి మృతి చెందిన ఘటన ఎయిర్ పోర్టు పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.**



గోపాలపట్నం : లక్ష్మీ నగర్ ప్రాంతానికి చెందిన కొండ పల్లి రామరావు (57) ప్లంబిగ్ పనులు నిర్వహిస్తున్నాడు . ఈక్రమంలో మాధవధార రాజీవ్ నగర్ ప్రాంతంలో బుదవారం అపార్ట్ మెంట్ లో నాల్గవ అంతస్తూ బయట వైపు పైప్ లైన్ పనులు చేపడుతున్నాడు . ఇదిలా వుండగా సాయంత్రం సుమారు 4.30 నిమిషాల సమయంలో ప్రమాద వశాత్తు జారీ కింద పడిపాయాడు. దింతో అతడికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం నగరంలో ఒక ప్రయివేట్ ఆస్పత్రికి తరిలించారు . అయితే చికిత్స పొందుతూ అదే రోజు సాయంత్రం 6 గంటల సమయంలో రామరావు మృతి చెందాడు. ఈ విషయమై మృతిని భార్య సత్యవతి గురువారం ఎయిర్ పోర్టు పోలీసు లకు పిర్యాదు చేసింది. పిర్యాదు స్వీకరించిన పోలీసు లు సి.ఐ సి.హెచ్ ఉమాకాంత్ నేతృత్వంలో ఎస్ఐ మోహనరావు దర్యాప్తు చేపట్టారు.

బిల్డర్ల నిర్లక్ష్యం గాలిలో కలసి పోతున్న ప్రాణాలు ..

ఇటివలే నగరంలో చేపడుతున్న బహుళ అంతస్తుల నిర్మాణంలో సంబందిత బిల్డర్లు కనీస రక్షణ చర్యలు పాటించడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.

మాధవధార రాజీవ్ నగర్ ప్రాంతంలో బుదవారం అపార్ట్ మెంట్ లో నాల్గవ అంతస్తూ బయట వైపు పైప్ లైన్ పనులు చేస్తూ వుండగా ప్రమాద వశాత్తు జారీ పడిపాయాడు. ఆసమయంలో అతడు రక్షణ బెల్ట్ దరించలేదు ఆలాగే నిర్మాణ సమయంలో సంబందిత బిల్డర్ బయట వైపు జాలీ పెట్టి వుంటే అతడి ప్రాణాలు దక్కేవని స్థానికులు అంటున్నారు. వాస్తవానికి బహుళ అంతస్తులు నిర్మాణ పనులు చేపడుతున్న సమయంలో ప్రతి ఫ్లోర్ కు బయట వైపు జాలీ ఏర్పాటు చేయాలి. అందుకు తగ్గట్టుగా టౌను ప్లానింగ్ అదికారులు నిర్మాణ దారుడికి సూచనలు చేయాలి . అందుకు తగ్గటుగా బహుళ అంతస్తుల నిర్మాణ సమయంలో సంబందిత నిర్మాణ దారులు రక్షణ పరికరాలను కార్మికులు దరించే విదంగా పనులను పర్యవేక్షించాలి . ఇంత చేయాల్సి వున్న నిర్మాణ దారులు నిబంధనలను పట్టించుకోకపోవడం వల్ల ఇలా కార్మికులు ప్రాణాలు కొల్పోతున్నారని పలువురు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా అన్నసమారాధన



ములగాడ : దసరా ఉత్సవాలలో భాగంగా పారిశ్రామిక ప్రాంతంలో శ్రీ సాగరగిరి లో వెలసిన కనక దుర్గా దేవి ఆలయ ప్రాంగణం లో...

గురువారం జీవీఎంసీ 61వార్డ్ తెదేపా అధ్యక్షులు, ప్రముఖ గుత్తెదారుడు మజ్జి సోమేశ్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మల్కాపురం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కూన దుర్గా ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు ప్రజలకు ఎల్లప్పుడు ఉండాలని ప్రార్ధించి నట్లు తెలిపారు.

మజ్జి సోమేశ్ మాట్లాడుతూ...ప్రతీ ఏడాది దసరా సందర్బంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తాణాంలో దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట ఉత్సవాల్లో పైలా, కెవిఅర్, రొంగలి



పరవాడ : పరవాడ మండలం తాణాం గ్రామంలో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి విగ్రహప్రతిష్ట గురువారం ఘనంగా జరిగింది. దీంట్లో బాగంగా మాజీ జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాధరావు, తాణాం నూతన సర్పంచ్ కన్నూరుదేవి వెంకటరమణ,తాణాం ఎంపిటిసి సభ్యులు రొంగలి సునీత గోపాలకృష్ణ పాల్గోనీ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంఎల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కవి సమయం

## 'నిషేధం – నిశ్శబ్ధం'

జౌరారా సిద్ధూ! ఓరేరే సిద్ధూ
వినరా! .. వినరా సిద్ధూ!
ఈ సింగినాదం... సింధిగ్గం
వినరా!.. వినరా సిద్ధూ
సిద్ధూ.. సిద్ధూ... సిద్ధూ!
ధూమపాన నిషేధపు చమక్కులు
వినార!.. వినార సిద్ధూ!
పొగాకు పండించేవాడికి లేదంటరా!
నిషేధం... సిద్ధూ!
...॥జౌ॥
పొగాకు సంబంధిత పదార్ధాలు
అమ్మోవారికి లేదంటరా!
నిషేధం.. సిద్ధూ!
ధూమపానం పదార్ధాలు సేవించే వారికి
ఉందంటరా!
నిషేధం... సిద్ధూ!
రైల్లో.. బస్సుల్లో పొగాకు పదార్థాలు
సేవించరారంటరా
నిషేధం... సిద్ధూ!
బహిరంగ ప్రదేశాలలో పొగత్రాగరాదంటరా!
నిషేధం.. సిద్ధూ!
...॥జౌ॥
బ హిరంగ ప్రదేశాలలో
పొగత్రాగరాదంటరా!
నిషేధం... సిద్ధూ!
పొగ త్రాగాలనుకుంటే;
లేవంట్రిన్‌లలో తల్పులు బడాయించి
త్రాగి - తాగి రక్తం క్రక్కి... క్రక్కి చచ్చినా
తప్పా!
నీలాంటి పొగ త్రాగే సిద్ధు లేదందరు చచ్చినా
తప్పా
పొగాకు నిషేధం లేదు రా సిద్ధూ!
ఇది ఓ జనాభా నియంత్రణే సిద్ధూ!
ప్రభుత్వ జనాభా నిండేదెలా సిద్ధూ!
...॥జౌ॥

కవితా రచన : యల్.సిద్ధూ

# పంచాంగం

మాసం : ఆశ్వీయుజ ; తిథి: విదియ మ.1.31; స్వాతి రా.10.46; వ.ఉ.6.54 వరకు; మ.తె.4.00 ల 5.29.

శుక్రవారం 08-10-2021

**మేషం** : ఖర్చులు అధికం. కోపతాపాలు అధికంగా వుంటాయి. స్త్రీలు తొందరపాటుతనం వల్ల ప్రియ తములను దూరం చేసు కుంటారు. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. గతంలో మిమ్ములను విమర్శించిన వారే మీ సహాయం అర్థిస్తారు. పెద్ద హోదాలో ఉన్నవారికి పర్యటనలు అధికమవుతాయి. **వృషభం** : దూర ప్రాంతాల నుంచి మంచి వార్తలు వింటారు. మీ ఉత్సాహాన్ని అదుపులో ఉంచుకోవటం శ్రేయస్కరం. వృత్తిపరమైన ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. దంపతుల మధ్య సఖ్యతాలోపం, కలహాలు చోటు చేసు కుంటాయి. కొన్ని విషయాల్లో మీరెంత తెలివిగా వ్యవహరించినా ఫలితాలు భిన్నంగానే ఉంటాయి. **మిథునం** : మిత్రులతో ఇష్టాగోష్టి చేస్తారు. తలపెట్టిన పనులు వేగవంత మవుతాయి. ప్రైవేటు, పత్రికా సంస్థల్లో వారికి మార్పులు వాయిదాపడతాయి. విదేశీ యత్నాలు వాయిదాపడతాయి. ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. భాగస్వామికుల మాటతీరు, కదలికలను ఎంతైనా మంచిది. బ్యాంక్ వ్యవహారాలలో మెళకువ వహించండి. **కర్కాటకం** : ఆరోగ్య విషయమై తగు జాగ్రత్త అవసరం. నరముల బలహీనత, మనోధైర్యం వలన అనుకున్న పనులు పూర్తి చేస్తారు. శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. ఉద్యోగస్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారిస్తారు. ఆలయాలను సందర్శిస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరుత్సాహపరుస్తాయి. ఏ విషయంలోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాటవేయండి. **సింహం** : ప్రయాణ లాభం, ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. శుభకార్యాలపై దృష్టి పెడతారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. రుణాలు చేస్తారు. పెండింగ్ వ్యవహారాలు పూర్తి చేస్తారు. **కన్య** : కార్యలాభం, గృహ లాభం, శుభకార్యలాభం, మిత్రుల సహాయ సహకారాలు లభించును. విందు, వినోదాలు, దూర ప్రయాణాలు చేస్తారు. ఆలయ సందర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లు విజయం సాధిస్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. ఇతరుల మెప్పుకోసం శ్రమాధిక్యత, ఒత్తిడి ఎదుర్కొనవలసివస్తుంది. **తుల** : చక్కని వ్యాపారాలు జరుగును. నూతన వస్తు, వస్త్ర లాభం, వాహన సౌఖ్యం కలుగును. చేయు వృత్తి వ్యాపారాలయందు అనుకూలత, దైవదర్శనం కలుగును. పత్రికా, ప్రైవేటు రంగాల వారికి ఆర్థిక ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. రావాణా రంగాలలోని వారికి చికాకులుతప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం. **వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు సంతృప్తిగా ఉండును. పాత రుణాలు వసూలు, శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. వ్యాపారాల్లో నిలదొక్కుకోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు, వైద్యులకు అనుకూలత. **ధనుస్సు** : బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది. స్త్రీలతో అతిగా సంభాషించటం వల్ల అపార్ధాలకు గురికావలసి వస్తుంది. **మకరం** : వ్యవహారానుకూలత, నూతన కార్యాములకు శ్రీకారం చుడతారు. ధైర్యంగా ముందుకు వెళతారు. నూతన పరిచయాలు వలన లాభం కలుగును. పత్రికా సంస్థలలోని వారికి పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికం. నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవుతారు. **కుంభం** : వృత్తి వ్యాపారాలు అనుకూలించిననూ కోపం అధికం వలన అందరితోను విరోధాలు, మీ మాట లెక్కచేయకుండుట, శరీర అలసట, అధిక ధనవ్యయాలు, వృత్తి వ్యాపారాలు అనుకూలించిననూ కోపం అధికం వలన అందరితోను విరోధాలు కలుగును. **మీనం** :యశోభూషణ ప్రాప్తి, నూతన పరిచయాలు లాభించును. శుభమూలక ధనవ్యయం, విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆర్థిక లావాదేవీలు సంతృప్తి, ధైర్యంతో కూడిన పనులు చేస్తారు.

# దేవ దేవుడు.. శ్రీ వేంకటేశుడు

**వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన**
**వేంకటేశ సమో దేవో న భూతో న భవిష్యతి**

బ్రహ్మాండంలో వేంకటాద్రికి సమానమైన పుణ్యక్షేత్రం లేదు. అలాగే శ్రీనివాసుడికి సాటిరాగల దేవుడు ఇటు భూతకాలంలో కానీ.. అటు భవిష్యత్తులో కానీ మరెవరూ ఉండరు... ఇదీ శ్లోకానికి అర్థం.

తిరుమల పుణ్యక్షేత్రం కలియుగ టళికుంతమని ప్రసిద్ధి. ఈ ప్రశస్తికి మూలకారణం.. స్వయం వ్యక్త స్వరూపంలో వెలిసిన శ్రీవేంకటేశ్వరుడు. తిరుమలగిరిపై పవిత్రాద్భుతమైన ఒక సాలగ్రామశిల ద్వారా స్వయం భూగా వెలసిన శ్రీ వేంకటేశ్వరుణ్ణి శ్రీనివాసుడని, సప్తగిరీశుడని, ఏడుకొండలవాడని, బాలాజీ, తిరుమలప్ప, తిమ్మప్ప అని.. ఇలా ఎన్నో పేర్లతో భక్తజనులు ఆర్తిగా సంబోధిస్తూ ఉన్నారు. ఆనందనిలయుడె%న శ్రీవారు నెలకొన్న బంగారు మందిరానికి ఆనంద నిలయమనే వ్యవహారం అనాదిగా ప్రసిద్ధమై ఉంది.

**స్థలపురాణం**

కలియుగారంభంలో... అనగా సుమారు 5వేల సంవత్సరాల క్రితం.. వక్ష స్థల మహాలక్ష్మి సమేతంగా ఆవిర్భవించిన శ్రీనివాసునికి తరతరాలుగా ఎందరో భక్తులు మందిర, గోపుర, ప్రాకార, మహా ద్వారాలు నిర్మిస్తూ వచ్చారు. వేంకటపతికి నిత్యోత్సవ, వార్షికోత్సవ, పక్షోత్సవ, మాసో త్సవ, సంవత్సరోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నారాయణ వనం అధి పతులు ఆకాశరాజు, తొండమాన్ చక్రవర్తి, పల్లవరాణి సామవై, విజయనగర సామ్రాజ్యా ధీశులు సాళువ నరసింహ రాయలు, శ్రీకృష్ణ దేవరాయలు, తిరుమలరాయలు, అచ్యుత రాయలు ఇలా.. ఎందరో మహానుభావులు.. ఇక్కడ అద్భుత నిర్మాణాలను చేపట్టి అపూర్వసేవా కైంక ర్యాల నెలవుగా తిరుమల క్షేత్రాన్ని తీర్చిదిద్దారు.

శ్రీవారిని దర్శించుకునే భక్తులు ముందుగా క్షేత్రపాలకుడైన వరాహస్వామివారిని దర్శించుకోవాలని స్థలపురాణంలో ఉంది. అలాగే స్వామి వారి దర్శనానంతరం... తిరుపతిలో పద్మావతి /బీబీనాంచారి/ అలివేలుమంగ అమ్మవారిని, గోవిందరాజస్వామి వారిని దర్శించుకోవాలి. తిరుమలగిరులలో ఉన్న పవిత్ర ఆకాశ గంగ.. పాపనాశనం.. వకుళమాత ఆలయం,, హాథీరాంజీ మఠం.. త్రిదండి జీయర్‌స్వామివారి మఠం.. వన్యప్రాణుల పార్క్.. వంటి ఆధ్యాత్మిక-పర్యాటక ప్రాశస్త్య మున్న ప్రాంతాల్ని దర్శించుకోవచ్చు. తితిదే బస్సు సర్వీసులతో పాటు ఆయా ప్రదేశాలకు ప్రైవేటు వాహ నాలూ అందుబాటులో ఉంటాయి. తలనీలాలు మొక్కు బడి ఉన్నవారు తప్పనిసరిగా స్వామివారి కల్యాణకట్ట వద్దనే తలనీలాలు సమర్పించాలి

**సంకీర్తన**

**శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శన వేళలు**

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ప్రత్యేక దర్శన వేళలు ఒక్కోరోజు ఒక్కోవిధంగా ఉంటాయి. స్వామివారికి జరిగే నిత్య, వారపు సేవలను బట్టి ఆయా సమయాలను తితిదే నిర్దేశించింది. టిక్కెట్లను ముందస్తుగా అంతర్జాలం, ఈ-దర్శన్, తపాలా శాఖ ద్వారా విక్రయిస్తోంది. ఉదయం నుంచి సాయంత్రంలోపు నిర్దేశించిన సమయంలోపు శ్రీవారిని దర్శించుకునే వేళలను ఎంపిక చేసుకోవచ్చు. ఎంపిక చేసుకున్న సమయం టిక్కెట్టుపై ముద్రిత మవుతుంది. ఈ సమయానికి మాత్రమే ఆలయానికి



చేరుకోవడానికి వరుస వద్దకు రావాల్సి ఉంటుంది.

ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లను నిత్యం రూ.300 ధర వంతున 26వేల టిక్కెట్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. 56 రోజులకు ముందుగా టిక్కెట్లను పొందే అవకాశం ఉంది. విశేష పర్వదినాల్లో రద్దీని దృష్టిలో ఉంచుకుని టిక్కెట్ల సంఖ్యను దేవస్థానమే తగ్గిస్తుంది.

### పదవీ స్వీకార మహోత్సవానికి

# ఎమ్మెల్యే అధీప్ కు ఆహ్వానం



పరవాడ : బుధవారం పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ని మర్యాద పూర్వకంగా కలిసి శుక్రవారం పదవి స్వీకారన మహొత్సవానికి విచ్చేయమని కోరిన విశాఖ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి జల్లి పల్లి సుభద్ర ..ముందుగా ఎమ్మెల్యే చేతులుమీదగా జల్లిపల్లి సుభద్రను దుశాలువాతో సత్కరించారు. అనంతరము ఎమ్మెల్యే అదీప్ రాజ్ ను దుశాలువాతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో పరవాడ మండలం ఎంపిపి పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసి రాజు తదితరులు పాల్గొన్నారు.

### వివేకానంద అనాధ ఆశ్రమంలో...

## కార్గో హ్యాండ్లింగ్ డివిజన్ కార్మికుల సేవా కార్యక్రమాలు



విశాఖపట్నం : వివేకానంద అనాధ ఆశ్రమంలో.. కార్గో హ్యాండ్లింగ్ డివిజన్ కార్మికులు.. సేవా కార్యక్రమాలు.. కార్గో హ్యాండ్లింగ్ డివిజన్.. 1992 సంవత్సరానికి చెందిన బ్యాచ్ కార్మికులు 30వ వసంతంలోకి.. అడుగుపెట్టిన సందర్భంగా..

విశాఖ, వన్టౌన్లో ఉన్న వివేకానంద అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న.. వృద్ధులతో పాటు నిరుపేద వృద్ధులకు కూడా దుప్పట్లు, వస్త్రాలు పంపిణీ చేశారు.

జి.ధనరాజు, సిహెచ్.మసేను, నక్కా అప్పారావు, పి అప్పారావు తదితరులు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

### విద్యాబోధనకు అడ్డుగా ఉన్న

# యాప్ లను రద్దు చేయాలి



అచ్యుతాపురం : విద్యాబోధనకు అడ్డుగా ఉన్న యాప్ లను తక్షణమే రద్దు చేయాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం అనవసర యాప్ లను రద్దు చేయాలని కోరుతూ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు నిడదవోలు శ్రీనివాసురాజు, సబ్బారపు నూకరాజు ఆద్వర్యంలో మండల వనరుల కేంద్రం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం ఎంపీడీఓ కృష్ణకు , ఎమ్ ఈ ఒ దేవరాయల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు వి శ్రీలక్ష్మి, మహిళా కన్వీనర్ సుభాషిణిదేవి, మురళికృష్ణ, పైడిరాజు, సూర్యలక్ష్మి, సత్యనారయణ, మహిమరావు, శిరోమణి, రేఖ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

## దిశా వెల్ఫేర్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు



గాజువాక : విశాఖ నగర శివారు ప్రాంతమైన అగనంపూడి శనివాడ గ్రామంలో మానవ మృగాళ్ల చేతిలో బలైన పావని వారి కుటుంబ సభ్యులను గురువారం దిశా వెల్ఫేర్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం గాజువాక దిశా వెల్ఫేర్ ప్రొటక్షన్ కమిటీ అధ్యక్షురాలు మంత్రి మంజుల మాట్లాడుతూ...

అమ్మ అనే పదానికి అర్థం తెలి యని మానవమృగాల చేతిలో పతనమై పోతున్న స్త్రీ జాతిని కాపాడాలని , అలాంటి స్త్రీజాతి లో అమ్మ ,చెల్లి ,అక్క అనే వాయి వరసలు లేకుండా కొందరు మానవ మృగాలుగా ప్రవర్తిస్తున్నారని అలాంటి వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాల, ఏ ఆడపిల్లకి ఏ చిన్న కష్టం వచ్చినా మేము మీ వెంటే ఉండి మీ కష్టాన్ని మా భుజాలపై వేసుకొని మీ కష్టం తీరే వరకు మీ వెంటే మేముంటాం అని గాజువాక దిశా వెల్ఫేర్ ప్రొటెక్షన్ కమిటీ అధ్యక్షురాలు సమక్షంలో దిశా వెల్ఫేర్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా, సరోజినీ ,విజయ, షకీలా, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కె.భాగ్యలక్ష్మి, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ టి.నర్శింగరావు దంపతుల దాతృత్వం





పాడేరు : పెదబయలు ప్రధాన రహదారి చుట్టుమెట్ట వద్ద ఇద్దరు ఉపాధ్యాయులు ప్రయాణిస్తున్న బైక్ ను ఎదురుగా వస్తూ బలంగా ఢీ కొట్టిన లారీ, ఇద్దరు ఉపాధ్యాయులకు తీవ్ర గాయాలు. అటువైపుగా వస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి దంపతులు సంఘటనను చూసి వెంటనే స్పందించి తమ వాహనం దిగి గాయాల పాలైన వారికి సపర్యలు చేశారు. వారి వాహనంలోనే గాయాలు పాలైన ఉపాధ్యాయులను పాడేరు జిల్లా ఆస్పత్రికి తీసుకువస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, దంపతులు. అనంతరం అక్కడ నుండి పాడేరు జిల్లా ఆస్పత్రికి తీసుకువచ్చి దగ్గర రుండి డాక్టర్ గారికి చెప్పి ట్రీట్మెంట్ చేయించారు మీకేం పరవాలేదు నేనున్నానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో లో కొండజి, నగేష్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

### గతంలో ఎన్నడూ లేని విధంగా

# 900 మంది విద్యార్థులు హాజరు

## నర్సీపట్నం పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది ప్రచార కృషి ఫలించిన వేళ

విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : : పాలీసెట్ - 2021 వెబ్ కౌన్సిలింగ్ కి గురువారం 50001 నుండి చివరి ర్యాంకులు వరకు నిర్వహించిన కౌన్సిలింగ్ లో 158 మంది విద్యార్థులు హాజరరు అయ్యారని ప్రభుత్వ పాలిటెక్నిక్ కోఆర్డినేటర్ బి రామచంద్ర రావు తెలిపారు. తేదీ 03.10. 2021 నుండి 07.10.2021 వరకు నిర్వహించిన కౌన్సిలింగ్ లో మొత్తం 900 మంది విద్యార్థులు సర్టిఫికేట్ వెరిఫికేషన్ కు హాజరు అయ్యాయన్నారు. కౌన్సిలింగ్ ప్రక్రియ మొత్తం ప్రశాంతంగా ముగిసింది. 1 వ ర్యాంకు నుండి చివరి ర్యాంకు వరకు ఆప్షన్ ఎంట్రీ చేసుకొనుటకు 09. 10. 2021 సాయంత్రం ఆరు గంటల వరకు అవకాశం ఉంటుందన్నారు. పాలిటెక్నిక్ సీనియర్ లెక్చరర్ డాక్టర్ చిట్ల రాజు నర్సీపట్నం ఎస్సి మరియు బిసి వసతి గృహాల సంక్షేమ శాఖ అధికారులు ఏ.బాబురావు, యమ్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా మైదానంలో 'స్వచ్ఛ భారత్'



ములగాడ : సెప్టెంబర్ 17 తేదీన భారత ప్రధాని నరేంద్ర మోడీ జయంతి వేడుకలు పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 7 వరకు నిర్వహించే స్వచ్ఛ్ భారత్ సేవా కార్యక్రమాలలో భాగంగా బిజెపి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి వసుంధర ఆధ్వర్యంలో చివరి రోజు కార్యక్రమం లో భాగంగా గురువారం శ్రీహరిపురం వాకర్స్ గ్రౌండ్ లో వార్డు బిజెపి నాయకులతో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం 60వ వార్డు ఇందిరా కాలనీ, బర్మా కాలనీ,శ్రీహరిపురం పరిసరాల ప్రాంతంలో ఇరువైపులా మొక్కలను నాటించారు. ఈ సందర్భంగా వసుంధర మాట్లాడుతూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు సోము వీర్రాజు, విశాఖ జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షులు నిర్మల కిషోర్ ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 60వ వార్డు బీజేపీ అధ్యక్షులు మన్మధరావు బిజెపి సీనియర్ నాయకులు సేనాపతి మహేష్,అభినయ్,వార్డు కార్యకర్తలు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ, జడ్పిటిసిల ను సన్మానించిన ఏపిటిఎఫ్ నాయకులు

## ఏపీటీఎఫ్ అధ్యక్షుడిగా రాఘవనాయుడు కార్యదర్శిగా వాసు ఎన్నిక





నర్సీపట్నం : ఏపిటిఎఫ్ కొత్తగా ఏర్పడిన ఉపాధ్యాయులు యూనియన్ అధ్యక్షుడు ఏ శ్రీనివాసబాబు (వాసు), బి రాఘవనాయుడు మరియు సంఘ నాయకులు అంతా కలిసి నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి ని పూల గుచ్చం ఇచ్చి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల తమ సంఘం ఎన్నికలు నిర్వహించాలని నూతన గా ఎన్నిక కాబడిన అధ్యక్ష కార్యదర్శులు పాలక వర్గానికి పరిచయం చేయడంతో పాటు వారిని సాదరంగా గౌరవించే కార్యక్రమంగా....

గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ ఆదిలక్ష్మి తో పాటు ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, జెడ్పిటిసి సుకల రమణమ్మ లను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశాం అన్నారు.

### నేటి నుండి సత్యదేవుని సన్నిధిలో

## నిత్యాన్నదానం పునః ప్రారంభం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకం గత కొద్ది కాలంగా కరోనా వైరస్ కారణంగా తాత్కాలికంగా నిలుపుదల చేయబడినది. అయితే నేటి నుండి మరలా నిత్య అన్నదానం (ది.08.10.2021 నుండి ) ఉదయం 10.30 గంటల నుండి భక్తుల సౌకర్యార్థం ప్రారంభించబడును. కావున సదరు భక్తులు ఈ అవకాశమును వినియోగించుకుని సత్యదేవుని నిత్యాన్నధాన ప్రసాదమును స్వీకరించి సత్యదేవుని కృపకు పాత్రులు కాగలరని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు తెలిపారు.

### రోజూ బడికి వచ్చి ఉపాధ్యాయులు చెప్పినది నేర్చుకోవాలి

# మీరే రేపటి భవిష్యత్తు

### జనసేన పార్టీ అధ్యక్షులు సిహెచ్.మురళి



అనంతగిరి : ఎం.పి.పి స్కూల్ అనంతగిరి విద్యార్థులకు జనసేన పార్టీ అధ్యక్షులు సి హెచ్ మురళి నోట్ బుక్స్ మరియు పెన్సిల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలందరూ సక్రమంగా బడికి రావాలని కోరారు అలాగే నేటి పిల్లలు రేపటి పౌరులు అన్నారు. మీరందరూ సక్రమంగా చదువుకొని మన మండలానికి మంచి పేరు తేవాలని ఆయన కోరారు.

# ఉపాధి హామీ పథకం పనులపై అవగాహన



పరవాడ : పరవాడ మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఆంధ్రప్రదేశ్ పండ్ల తోటల రైతుల శిక్షణా తరగతులు, ఉపాధి హామీ పథకం పనులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ యొక్క సందర్భంగా ముందుగా పరవాడ మండలం ఎమ్ పిపి పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు , జెడ్పీటీసీ పి.ఎస్.రాజు , నాయకులకు, అధికారులకు, రైతన్నలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ యొక్క సందర్భంగా పరవాడ మండలం ఎమ్ పిపి పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఎన్ అర్ ఇజియస్ ద్వారా పండ్ల తోటలు పెంపకం 2019-20 సంవత్సరం లో 69 మందికి, 20-21 లో 60 మందికి,21-22 లో 30 మందికి ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా రైతులకు పంపిణి చెయ్యడం జరిగింది. పరవాడ మండలం లో మొత్తం మీద 180 మందికి ఉపాధి హామీ పథకం ద్వారా 3 సంవత్సరాలు పండ్ల తోట పెంపకాలు మొక్కలు వేసి ఇచ్చారు అని తెలిపారు. ఈ డెవలప్మెంట్ ఏ విధంగా చేసుకుంటాము అనే దానిపై అధికారులు, రైతులు సమన్వయం చేసుకోవాలని తెలియజేశారు. రైతులకు రకరకాల పండ్లతోటలకు 100% సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, పరవాడ మండలం వైస్ ఎమ్ పిపి బంధం నాగేశ్వరరావు, పరవాడ మండలంలో గల సర్పంచ్ లు, ఎం.పీ.టి. సి లు, పరవాడ ఎమ్ పిడిఒ హేమసుందరరావు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సచివాలయ సిబ్బంది స్నేహభావంతో మెలగాలి



కంచరపాలెం : లబ్ధి దారుల పట్ల సచివాలయ సిబ్బంది స్నేహబావంతో మెలగాలని జీవీఎంసీ జోన్ -5 కమిషనర్ మల్లయ్య నాయుడు సచివాలయ సిబ్బంది కి సూచించారు.

సచివాలయ పనితీరు విషయంలో లబ్ధి దారుల నుండి ఒక్క పిర్యాదు అందిన శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు . ఈమేరకు గురువారం పలు సచివాలయాలని ఆయన సంధర్శించారు.

శాంతి నగర్ సచివాలయాన్ని సందర్శించిన ఆయన పలు రికార్డులను తనిఖీ చేసారు . సచివాలయాని వచ్చిన లబ్ధి దారులతో నేరుగా మాట్లాడి సచివాలయ పనితీరు పై ఆరా తీసారు . కార్యలయంలో పలు దస్త్రాలను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేసారు . అలాగే ఆస్తి పన్ను వసుల్లో శాత శాతం పూర్తి చేయాలని సూచించారు .కార్యక్రమంలో అడ్మిన్ టి.రాజు , వేల్ఫేర్ కార్యదర్శి బి.నీల వేణి , మహిళా పోలీస్ రమ్య , వి.ఆర్ .ఓ బారతి తదితరులు పాల్గొన్నారు .

# దసరా ఉత్సవాలకు విగ్రహ ప్రతిష్ఠ



పాడేరు : స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో వెలసివున్న దుర్గాదేవి ఆలయం వద్ద దసరా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి బాగ్యాలక్ష్మి, ఎపి మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా.టి.నర్సింగరావు చేతులు మీదుగా ఉత్సవాల నిర్వహణకు దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్టించారు

.దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, టిడిపి నాయకులు కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# రిత్విక్ లకు దీక్ష వస్త్రములు పంపిణీ



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో దసరా నవరాత్రులు సందర్భంగా గురువారం రత్నగిరిలో కొలువైన శ్రీ వనదుర్గమ్మ వారి ఆలయంలో మరియు కనకదుర్గమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో చైర్మెన్ ఐ.వి.రోహిత్ పాల్గొన్నారు.పూజా కార్యక్రమం అనంతరం రిత్విక్ లకు దీక్ష వస్త్రములను చైర్మన్ ఐ.వి.రోహిత్ పంపిణీ చేశారు.

# 210 కేజీల గంజాయి పట్టివేత



గొలుగొండ : జీపులో తరలిస్తున్న 210 కేజీల గంజాయిని పట్టుకున్నామని కేడిపేట ఎస్సై ఎ.సూర్యనారాయణ తెలిపారు. పాతకేడిపేట శివారులో తనిఖీలు చేస్తుండగా ఈ గంజాయి పట్టుబడింది. విశాఖ ఏజెన్సీ కోరుకొండకు చెందిన ఖాదర్, హమీద్‌లను అరెస్టు చేసినట్లు తెలిపారు. జీపుతో పాటు రెండు ద్విచక్ర వాహనాలను స్వాదీనం చేసుకున్నామన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌నాయుడుకు శుభాకాంక్షలు



గొలుగొండ : నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన చిటికెల భాస్కర్‌నాయుడును గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల వెంకట గిరిబాబు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ లెక్కల సత్యనారాయణలు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# విశాఖలోని ప్రభుత్వ ఆస్తుల అమ్మకాలపై సిపిఎం ఖండన

విశాఖపట్నం :రాష్ట్ర ప్రభుత్వం విశాఖలోని విలువైన ఆస్తులను అమ్మడానికి పూనుకోవడం ప్రజా వ్యతిరేక చర్య. విశాఖ జిల్లాలో సర్క్యూట్‌హౌస్ తో సహా వివిధ డిపార్టుమెంట్ల స్థలాలను అమ్మకానికి పెట్టడం అంటే బంగారు బాతును కోసుకొని తినడం లాంటిదని సిపిఎం పార్టీ భావిస్తున్నది. భవిష్యత్ అవసరాలకు ప్రభుత్వ స్థలాలు లేకుండా ఎలా అభివృద్ధి చేస్తారు. లంగ్ స్పేస్ (ఊపిరి పీల్చుకొనే స్థలాలు) అంటే ప్రమాదాలు జరిగితే కనీసం నిలబడేందుకు ప్రభుత్వ స్థలాలు ఉండడం ఎంతో అవసరం. ఇటువంటి ప్రాథమిక అవసరాలకు కూడా స్థలాలు మిగల్చకుండా అమ్మడం ప్రభుత్వం యొక్క అవివేకం, ముందు చూపు లేకపోవడంగా సిపిఎం భావిస్తోంది. ప్రభుత్వ స్థలాల అమ్మకాలను వెంటనే నిలుపుదల చేయాలని లేని యడల ప్రజా ఆందోళనలు అనివార్యం అవుతుందని సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం విశాఖలో ఆస్తులు అమ్మడాన్ని బిజెపి నాయకులు మాదవ్‌తో సహా కొంత మంది ఖండించడం హాస్యాస్పదంగా వుంది. కేంద్ర ప్రభుత్వం 6లక్షల కోట్ల విలువ చేసే అన్ని మౌళిక సౌకర్యాలను అమ్మకానికి పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వాలకు నోడల్ అధికారులను నియమించాలని కేంద్రం ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వ నోడల్ అధికారులకు అమ్మకాలపై ట్రైనింగ్ ఇచ్చింది. పట్టణాల్లోనే కాకుండా గ్రామాల్లో భూములతో సహా అమ్మకాలు చేయువచ్చని సలహాలు ఇచ్చింది. ఒకవైపున కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల ఆస్తులను అమ్మకాలు చేయడానికి ప్రోత్సహిస్తూ మరో వైపున బిజెపి నాయకులు దానిని ఖండించే నైతిక హక్కు వుండదని సిపిఎం తెలియజేస్తున్నది. గత 75 సంవత్సరాల నుంచి దేశంలో అభివృద్ధి చేసిన మౌళిక సధుపాయాలన్నింటిని కేంద్ర ప్రభుత్వం తెగనమ్మి తమకు ఇష్టమైన కార్పొరేట్లకు సహాయపడ్డానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. జాతీయ ఆస్తులు పైపులైన్ ద్వారా అమ్మకం అనే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. విశాఖ పోర్టులోని 7వేల ఎకరాల భూములు అమ్మడానికి, 4 బెర్తలను ప్రైవేట్ వారికి అప్పగించడానికి తమ పాలసీలో భాగంగా ప్రకటించింది. మన దేశంలో 400 రైళ్లను, విద్యుత్‌ను, 37వేల కిలోమీటర్ల జాతీయ రహదార్లుతో సహా ప్రైవేట్ వారికి కట్టబెడతారు. ఈ భారీ పరిశ్రమల్లో ఉన్న కార్మికుల ఉద్యోగాలు వూడిపోతాయి.

భవిష్యత్‌లో రిజర్వేషన్లు అమలుచేయనక్కరలేదు. పోర్టులు, రైళ్లు, విద్యుత్ లాంటి మౌళిక సధుపాయాలను స్వాధీనం చేసుకున్న ప్రైవేట్ వారు ప్రజలపై అనేక రెట్లు భారాలు మోపుతారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ లాంటి భారీ పరిశ్రమలను విదేశీ కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడతారు. దేశ సంపదను విదేశీ కంపెనీలకు కట్టబెడుతూ దేశభక్తి గురించి బిజెపి మాట్లాడడం గురివింద గింజ సామెతలా వుంది. దేశ సంపదను అమ్మే విధానాలకు వ్యతిరేకంగా యావత్తు ప్రజానీకం పోరాడడం ఏకైక మార్గం. విశాఖ స్టీల్‌ప్లాంట్‌తో పాటు అన్ని రంగాల్లోను కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని సిపిఎం కోరుతున్నది.

# నేడు దేవరాపల్లిలో ఉచిత నేత్ర వైద్యశిబిరం

దేవరాపల్లి : స్థానిక భగవాన్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం దేవరాపల్లి లోని రామాలయం వద్ద ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు భగవాన్ సత్యసాయి జోన్ యువజన సమన్వయకర్త సిహెచ్. వి. రవిశంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు, ఈ అవకాశాన్ని కంటి సమస్యతో బాధ పడుతున్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## డివిజినల్ పంచాయతీ అధికారి పిఎస్.కుమార్

*- శివారు గ్రామాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు*

*- డివిజినల్ పంచాయతీ అధికారి పిఎస్.కుమార్*



కొయ్యూరు : పాడేరు ఐటీడీఏ పరిధిలోని మండలాల వారీగా ఉన్న శివారు గ్రామాల సంఖ్యను ఖచ్చితంగా నిర్ధారించడానికి, మౌళిక వసతుల కల్పన, అభివృద్ధిలో సమతుల్యత పాటించడానికి హాబిటేషన్ల వారీగా సమాచార సేకరణ జరగాలని పాడేరు డివిజినల్ పంచాయతీ అధికారి పిఎస్..కుమార్ సూచించారు. గురువారం ఎంపిడిఒ కార్యాలయంలో సమావేశమయ్యారు. ప్రతీ పంచాయతీలో ఉన్న శివారు గ్రామాల జనాభా వివరములు, రహదారి సౌకర్యం, బస్ సౌకర్యం, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా, వైద్య ఆరోగ్య సౌకర్యాలు, పశువైద్యం, ఫోన్, ఇంటర్నెట్ సౌకర్యం, స్కూల్, అంగన్వాడీ కేంద్రాలలో మౌళిక వసతులు, బ్యాంక్, ఏటిఎం, పోస్ట్ ఆఫీస్ సౌకర్యం తదితర మౌళిక వసతుల లభ్యత వివరాలతో పాటు పాటు గృహ నిర్మాణం, ఆర్ఒఎఫ్ఆర్ పట్టాల నిమిత్తం అర్హుల వివరాలు కూడా నమోదు చేయాలని సూచించారు. సేకరించిన సమాచారం క్రోడీకరించి, శివారు గ్రామాల అభివృద్ధి నిమిత్తం ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా కొంతమంది కార్యదర్శుల పనితీరుపై డివిజినల్ పంచాయతీ అధికారి ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి షాకాజ్ నోటీసులు జారీచేయాలని, వైఖరి మారకుంటే, క్రమశిక్షణ చర్యల నిమిత్తం ప్రతిపాదనలు పంపాలని ఎంపిడిఒను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మేరీరోజ్, విస్తరణాధికారి బాలదొర, మండల ఇంజనీరింగ్ అధికారి, గ్రామీణ నీటిసరఫరా అసిస్టెంట్ ఇంజనీర్, కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి మహోత్సవ వేడుకలు ప్రారంభం



భీమునిపట్నం : తగరపువలస జంక్షన్ అంబెడ్కర్ కూడలి వద్ద శ్రీ దుర్గా భవాని ఆటో సంఘం ఆధ్వర్యంలో దసరా సందర్భంగా నిర్వహించిన శ్రీ దుర్గాదేవి నవ రాత్రి మహోత్సవ వేడుకలు గురువారం మొదలు అయ్యాయి . ఈ పూజ కార్యక్రమం లో 2వ వార్డు నాయకులు చిప్పాడ వెంకటేష్ , శిల్లా వంశీ రెడ్డి ,పట్నాల రాము ,జగన్నాధ ఎల్లాజి, చెట్ల శ్రీను ,చెట్ల నర్సీ తదితరులు పాల్గొన్నారు. అలాగే భీమిలి చిన్న బజార్ వద్ద శ్రీ శ్రీ శ్రీ దుర్గదేవి శరన్నవరాత్రి మహోత్సవములు మొదటి రోజు సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు ,కుంకుమ అభిషేకాలు ,నిర్వహించారు. అమ్మవారికి పూజలు ఈ నెల 16 వరకు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో గాడు సన్యాసి నాయుడు, మొకర నర్సింగ్ రావు,ఎర్నింటి అప్పారావు, రాంభుక్త ప్రభాకర్ నాయుడు, సంకురుబుక్త కొండబాబు,గాడు ఆనంద్,జర్జాపు పాపారావు,గౌరి, కుమారు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దేవి శరన్నవరాత్రులు ప్రారంభం



కొయ్యూరు : కొయ్యూరు మండలంలో దేవి నవరాత్రులు వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మర్రివాడ, గుడ్లుపల్లి, రేవళ్ళు, శరభన్నపాలెం, చింతలపూడి, కొయ్యూరు, రావణాపల్లి, రామరాజుపాలెం గ్రామాల్లో భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వ హిందూ పరిషత్ కమిటీ సభ్యులు చడ్డా వెంకటేశ్వర్లు, కొప్పుల లక్ష్మీ, కాకూరు వీర్రాజు, రేవళ్ళు, భవాణి, కొప్పుల రమణ, రామరాజుపాలెం గ్రామంలో ప్రెసిడెంట్ నూకాలమ్మ, సెగ్గే సూరిబాబు, గాధిగుమ్మి శివాలయ అర్చకులుచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొయ్యూరు విశ్వ హిందూ పరిషత్ మండల కార్యదర్శి చడ్డా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ గ్రామానికి వెళ్లి హిందూ ధర్మం యొక్క గొప్పతనం తెలియచేస్తున్నామన్నారు. 9 రోజుల పాటు అమ్మవారి ఉత్సవాలు నిర్వహిస్తామని విజయదశమి నాడు భారీ అన్నసమారాధన ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు అందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# విశాఖ ఏజెన్సీలో గుట్టుగా గంజాయి సాగు !



పాడేరు : విశాఖ ఏజెన్సీ పేరు చెబితే ప్రకృతి సౌందర్యం గుర్తుకువస్తుంది. అదే సమయంలో గంజాయి వాసన గుప్పుమంటుంది.మన్యంలో విస్తారంగా సాగవుతూ దేశవిదేశాలకు గంజాయి తరలిపోతోంది.గిరిజన ప్రజలను అడ్డు పెట్టుకొని గంజాయి గ్యాంగ్ రెచ్చిపోతోంది.గిరి పల్లేలను గంజాయి కేంద్రాలుగా మార్చేశారు. పసుపు పచ్చని వలిసెపూల అందాలకు, ఆకుపచ్చని కాఫీ తోటల సౌందర్యానికి నిలయం విశాఖ మన్యం. అయితే అడవి అందాల మాటున గంజాయి సాగు ఏటేటా విస్తరిస్తోంది. విశాఖ ఏజెన్సీలో ఒక్కప్పుడు గిరిజనులు పోడు వ్యవసాయం చేస్తూ జీవనం సాగించే వారు. లేదా కొండకొనల్లో దొరికే అటవీ ఉత్పత్తులను సేకరించి పొట్టపోషించుకునే వారు. కానీ స్మగ్లర్లు వారిని గంజాయి సాగువైపు మళ్లించారు.ఒక్క విశాఖ ఏజెన్సీ ప్రాంతాలంలో 50 వేల ఎకరాల్లో గంజాయి సాగు అవుతోంది.ఏవోబీ ప్రాంతాలు గంజాయి పంటకు అను కూలంగా ఉంటుంది. శీలవతి అనే గంజాయికి అత్యధిక రేటు ఉండటంతో స్మగ్లర్లు విశాఖ మన్యంను టార్గెట్ చేసుకున్నారు. దక్షిణ భారతంలో గంజాయి రవాణాకు విశాఖ మన్యం అనువైన ప్రాంతం కావడంతో తమిళనాడు, కేరళ నుంచి వచ్చి గిరిజనులతో గంజాయి సాగు చేయిస్తున్నారు. ఏటా 5 వేల కోట్లుకుపైగా గంజాయి స్మగ్లింగ్ జరుగుతోంది.అధికారులు ఎంత పకడ్బంది చర్యలు తీసుకున్న గుట్టు చప్పుడు కాకుండా గంజాయి రవాణా జరుగుతోంది. పోలీసులు కూడా విస్తృతంగా దాడులు నిర్వహిస్తూ కొంతవరకు అడ్డుకట్ట వేయగలుగుతున్నా దొరికేదాని కంటే సరిహద్దులు దాటి వెళ్లేదే ఎక్కువ.గంజాయి కేసుల్లో సీజ్ చేసిన గంజాయి పోలిస్, ఎక్సైజ్ శాఖ లో గుట్టగుట్టలుగా పేరుకుపోతోంది. ఈ నేపథ్యంలో మొక్కల స్థాయిలోనే ఎక్సైజ్, పోలిస్ అధికారులు గంజాయి సాగు తోటలను ధ్వంసం చేశారు. దీనిని అరికట్టేందుకు ప్రత్యేంకగా శాటిలైట్ ట్రాకింగ్ ఇమేజ్ సిస్టమ్‌ను అమలులోకి తీసుకురానున్నారు. ?దీని ద్వారా గంజాయి సాగుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించనున్నారు.అడ్డదారిలో అడ్డగోలుగా సంపాదించడానికి అలవాటు పడ్డవారు గంజాయిని అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.గంజాయి సాగు మూలాలపై దెబ్బ కొట్టడానికి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు, గిరిజనుల ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు చర్యలు తీసుకోవటం మాత్రమే పరిష్కారమని ఇప్పటికే ఉన్నతస్థాయిలో భావించినా అమలులోకి రావటం లేదు. ఆచరణ ప్రారంభమైతే తప్ప మత్తు దిగదని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

# అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

విశాఖపట్నం : దసరా పండుగల రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికుల నుండి అధిక చార్జీలు వసూలు చేసే ప్రైవేటు ట్రావెల్స్ పై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది. గురువారం నాడు మాధవధార ఉప రవాణా కమీషనర్ వారి కార్యాలయం లో కాంట్రాక్టు క్యారేజి బస్సుల యజమానులతో సమావేశం జరపడమైనది.

ప్రయాణికుల నుండి అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని, పర్యవేక్షణ కొరకు ఈ నెల 7 వ తేది నుండి 18 వ తేది వరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించ బడునని, ప్రయా ణికుల నుండి అధిక చార్జీలు వసూలు చేసిన ట్రావెల్స్ పై కేసులు నమోదు చేయడమే కాక, వాహనాలను సీజు చేయబడును. అధిక చార్జీల పై ఫిర్యాదులను 9848528531 అను నెంబర్కు వాట్స్ ప్ తగిన ఆదారాలతో చేయవలెను.

## బిగ్ బిలియన్ డేస్ నిర్వహణతో కిరాణాలు, రిటైలర్లకు పండుగ సంబురం తెచ్చిన ఫ్లిప్ కార్ట్ హెూల్ సేల్

విశాఖపట్నం: పండుగ సీజన్ సందర్భంగా దేశంలోని లక్షలాది మంది రిటైలర్లు, కిరాణా వ్యాపారులు, చిన్న వ్యాపారదారులు మరింత ఆనందించనున్నారు. ఎందుకంటే ఫ్లిప్ కార్ట్ గ్రూప్ కు చెందిన 'ది బిగ్ బిలియన్ డేస్' వారి కోసం వరుసగా రెండో ఏడాది కూడా మొదలైంది. ఈ విశిష్ట, వార్షిక విక్రయం 2021 అక్టోబర్ 3న ప్రారంభమైంది. 2021 అక్టోబర్ 10 వరకూ కొనసాగనుంది. ధేశంలో 24 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో బెస్ట్ ప్రైస్ క్యాష్ అండ్ క్యారీ స్టోర్స్ లో, ఫ్లిప్ కార్ట్ హెూల్ సేల్ లో ది బిగ్ బిలియన్ డేస్ సేల్ 1.5 మిలియన్లకు పైగా కిరణా వ్యాపారులకు ఆకర్షణీయమైన వ్యాపారాలను అందించనుంది. ఫ్యాషన్ లో 4 లక్షలకు పైగా లిస్టింగ్స్, గ్రాసరీలో 13,500, జనరల్ మర్కండైజ్ లో 25,000కు పైగా ఉత్పాదనలను వీరు ఎంచుకోగలుగుతారు. ది బిగ్ బిలియన్ డేస్ లో కిరాణా వ్యాపారులు, ఆయా ప్రయోజనాలను చివరి అంచె వినియోగదారులకు అందించడం ద్వారా రిటైలర్లు అధిక మార్జిన్ల లాభాలను కూడా పొందగలుగుతారు.

# పరవాడలో చుక్కా చేతులు మీదుగా దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట

## ముఖ్య అతిధిలుగా ఎంపీపీ జడ్పిటిసి హాజరు



పరవాడ : పరవాడ గ్రామంలో యంగ్ మెన్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గాదేవి సరన్ననవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గురువారం పరవాడ సంతబయలు స్టేజి వద్ద యంగ్ మెన్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు దంపతులు చేతులు మీదగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరవాడ ఎంపిపి పైలవెంకటపద్మలక్ష్మి శ్రీనువాస్ ,పరవాడ జెడ్పీటీసీ పియస్ రాజు , ముఖ్యఅతిథిలుగా హజరైన్నారు, అనంతరము వక్తలు మాట్లడుతూ ముందుగా అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో పరవాడ మేజర్ పంచాయతీ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో అర్ ఇసియస్ మాజీ చైర్మన్ చల్ల కనకరావు, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, పరవాడ వార్డు మెంబర్లు పోతల అప్పలనాయుడు, గండి ఈశ్వరరావు, పైల హరీష్, లంకెలపాలెం కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బురద రాజు, పరవాడ పాల సొసైటీ, యంగ్ మెన్స్ అసోసియేషన్ ప్రతినిధులు చుక్క రవి కుమార్, గండి లోకేష్, రొంగలి అప్పలనాయుడు, చుక్క గోపి,రెడ్డి నారాయణరావు, పైల మురళి మరియు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలిక మృతి కేసును ఛేదించిన పోలీసులు



గాజువాక : అగనంపూడి శనివాడ ప్రాంతంలో మంగళవారం సాయంత్రం కనిపించకుండా పోయిన 13 ఏళ్ల బాలిక మృతదేహం బుధవారం తెల్లవారుజామున కనిపించిన విషయం తెలిసిందే. విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం బైరెడ్డి పేట ప్రాంతానికి చెందిన పాండ్రంకి సత్యారావు కుటుంబం ఉపాధి కోసం విశాఖ వలస వచ్చింది. అగనంపూడి శనివాడ వద్ద ఆదిత్య అపార్ట్మెంట్లో వాచ్ మెన్ గా చేరారు. అయితే మొదట తన కూతురిని హత్య చేసి ఉంటారని తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ మైనర్ బాలిక అనుమానస్పద మృతిని పోలీసులు చేధించారు. ఈ మేరకు దువ్వాడ పోలీస్ స్టేషన్ లో ఎ సి పి శ్రీరాములు శిరీషా బుధవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మృతురాలుని దిగుమతి నరేష్ అనే వ్యక్తి రెండు నెలలుగా శారీరకంగా అనుభవిస్తున్నాడని తెలిపారు. అర్ధరాత్రి ఇంటిలోనుంచి వెళ్ళిన మృతురాలు నరేష్ ను కలిసినట్టు ఎసిపి వెల్లడించారు. అదే సమయంలో తండ్రి సత్యం కుమార్తె కోసం వెతకడాన్ని గమనించి మృతురాలు భయంతో టెర్రస్ వెళ్ళి దూకేసినట్లు తెలిపారు. దీంతో మైనర్ బాలికపై హత్యాచారం చేసినందుకు నరేష్ పై 174 సిఆర్ పిసి, 376 ఐపీసీ, సెక్షన్ 6 పోక్సో ఎక్ట్ నమోదుచేసినట్టు ఎసి పి శిరీషా పేర్కొన్నారు. ఈ సమావేశం లో దువ్వాడ పోలీస్ స్టేషన్ సి ఐ లక్ష్మి గాజువాక సిఐ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి నవరాత్రి వేడుకల్లో తిప్పల వంశీ రెడ్డి



గాజువాక : దసరా దుర్గాదేవి నవరాత్రులు సందర్భంగా పెదగంట్యాడ లో వివిధ గ్రామములలో గురువారం ఏర్పాటు చేసిన దుర్గాదేవి పూజా కార్యక్రమంలో 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వార్డ్ కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్స రముల నుండి కరోనా మహమ్మారి కారణంగా ఇలాంటి కార్యక్రమాలకు ప్రజలందరూ దూరం అయ్యామని ఇప్పుడు మళ్లీ చాలా రోజుల తర్వాత అమ్మవారి పూజా కార్యక్రమంలో అమ్మవారిని దర్శించుకోవడం చాలా అదృష్టం గా భావిస్తున్నానని తెలిపారు. యువత అందరూ కూడా విద్య క్రీడలతో పాటు ఇలాంటి పూజా కార్యక్రమంలో కూడా ఎంతో ఉత్సాహంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు, అలాగే ప్రజలందరికీ కూడా ఆ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, నిర్వాహకులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## 70వ వార్డులో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



గాజువాక : 70వ వార్డ్ లో గురువారం దసరా నవరాత్రులు దుర్గ దేవి ఉత్సవాలు వైభవం గా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక వైఎస్సార్సీపీ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో 70వ వార్డ్ కార్పొరేటర్ చందు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా దేవి కటాక్షం తో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి -బీజేపి నేత కరణంరెడ్డి నరసింగరావు



గాజువాక : కరోనాతో చిన్నాభిన్నం అయిన ప్రజల జీవితాలు అమ్మవారి కృపా కటాక్షం తో సుఖ సంతోషాలు గా మారాలని గాజువాక బీజేపీ కో ఆర్డినేటర్ కర్ణంరెడ్డి నరసింగరావు అన్నారు. చినగంట్యాడ శ్రీ బాల గణపతి యూత్ తరపున సిరసపల్లి నూకరాజు సిరసపల్లి బాబూరావు ల ఆద్వర్యంలో దుర్గాదేవి విగ్రహానికి నిర్వహించిన తొలిరోజు పూజలలో గాజువాక బీజేపీ కో ఆర్డినేటర్ కర్ణంరెడ్డి నరసింగరావు పాల్గొని అమ్మవారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లా డుతూ దేవీ నవరాత్రుల పూజలను భక్తులందరూ తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో భవానీ మాత మాల ధారన చేసి నిష్టగా ప్రతి రోజు ఉదయం సాయంత్రం హెూమాలు కళశం పూజలు చేస్తారని, ఆ దుర్గా దేవి దయతో కరోన డెంగీ వంటి రోగాల బారిన ప్రజలు పడకుండా ఆయురారోగ్యాలతో సంతోషంగా వుండాలని కోరుకున్నాని చెప్పారు. నిర్వాహకులు ఈ ఉత్యావాల్లో భాగంగా అన్నదానం, పేదలకు చీరలు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు చేస్తారని,వాటికి తన వంతు సహాయసహకారాలు ఎల్లప్పుడూ వుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, నిర్వా హకులు తదితరులు పాల్గొన్నారు.

## సహకారం ఉంటే ఉన్నత విద్యను సాధిస్తా...! -తల్లిదండ్రులను కోల్పోయినా. . వెనకడుగు వేయని బాలాజీ - అక్క ప్రోత్సాహంతో అన్నింట్లో స్టేట్ ర్యాంక్



దేవరాపల్లి : సహకారం ఉంటే ఉన్నత విద్యను సాధించి తీరుతానని త్రిబుల్ ఐటీ లో మండలంలో ప్రథమ స్థానం సాధించిన చుక్క బాలాజీ అన్నారు. తల్లిదండ్రులను కోల్పోయినా వెనకడుగు వేయని ఈ విద్యార్థి, అక్క ప్రోత్సాహంతో అన్నింట్లో స్టేట్ ర్యాంక్ సాధించి తన ప్రతిభను కనబరుస్తున్నాడు, బాలాజీ కి చదువు పట్ల ఉన్న ఆసక్తిని పలువురిని ఆకట్టుకుంటుంది. మండలంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన ఈ విద్యార్థి ఒకటి నుంచి నాలుగో తరగతి వరకు స్థానిక ఎంపీపీ స్కూల్ లో చదివాడు. నాలుగో తరగతి చదువుతుండగా తన తండ్రి అనారోగ్య కారణంతో మృతి చెందగా, 10వ తరగతిలో ఉండగా తన తల్లి చనిపోయింది. అయినప్పటికీ విద్య పట్ల తన ఆసక్తిని గుర్తించిన అక్క ప్రోత్సహించి, బాలాజీ చదువును కొనసాగించడానికి సిద్ధపడింది. 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన బాలాజీ బాలయోగి గురుకులం లో జరిగిన పరీక్షల్లో రాష్ట్రంలో 14 వ ర్యాంకు సాధించి అందరి మన్ననలు పొందాడు. ఈ ఏడాది నిర్వహించిన పాలి సెట్ లో 1300 ర్యాంక్ సాధించాడు. అదేవిధంగా త్రిబుల్ ఐటీ పరీక్షలో 1162 స్టేట్ ర్యాంక్ సాధించాడు. నిరుపేద కుటుంబంలో ఉన్న విద్యార్థి బాలాజీ విద్యాభ్యాసం మరింత ముందుకు సాగాలంటే సహకారం అవసరమని స్థానికులు గుర్తించారు. తన విద్యను మధ్యలో ఆపకుండా విద్యాభివృద్ధిలో ముందుకు వెళ్లేందుకు బాలాజీ కి అన్ని విధాలా సహాయ సహ కారాలు అందించాలని పలువురు కోరుతున్నారు.

## శరవేగంగా అభివృద్ధి చెందితున్న గాజువాక



గాజువాక : నగరానికి ధీటుగా గాజువాక ప్రాంతం అభివృద్ధి లో దూసుకుపోతుందని గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి అన్నారు. 88వ వార్డ్ లో గురువారం 7ఫేజ్ రెస్టారెంట్ ప్రారం భోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గాజువాక వైఎస్సార్సీపీ ఇంచార్జీ తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు అవసరమైన వస్తువులు కొనుగోలు కు నగరానికి వెళ్ళవలసి వచ్చేదని ఇప్పుడు అన్ని వస్తువులు గాజువాక లో దొరకడం అభి వృద్ధికి సూచక మని అన్నారు. ఈ. కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ లెళ్ళ కోటేశ్వర రావు, వార్డ్ వైఎస్సార్సీపీ ఇంచార్జీ దామా సుబ్బారావు, ఎక్స్ చైర్మన్ రాజు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


**కోర్టు నోటీసు**

**మహారాజశ్రీ భీమునిపట్నం ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**O.S 120/2019**

**Between : L.Chandra kala & another ...Petitioners**

**And : G.Ganga Bhavani & others ...Defendants**

**To**

**D7**

**ఉండి రవికుమార్ S/o. Late వీరాస్వామి**

**చినముషిడివాడ, పెందుర్తి మండలం**

పై నెంబరు దావాలో మీకు ఎన్నిమార్లు నోటీసు పంపినా అందుకోనందున, కోర్టు వారి ఆర్డరు ప్రకారం ఈ ప్రకటన జారీ చేయడమైనది. పై నెంబరు దావా, పైన తెలిపిన కోర్టు వారి దగ్గర తే.**20-10-2021న** వాయిదా అయి వున్నది. ఆ రోజున మీరు స్వయముగా గాని, వకీలు గారి ద్వారా గాని కోర్టు ఎదుట హాజరయి మీ అక్షేపణలు తెలియజేయవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్పు చెప్పబడును.

**వాయిదా తేది : 20-10-2021**

**(కోర్టు ఉత్తర్వుల మేరకు)**

భీమునిపట్నం
తే: 05-10-2021

**S.Vayunandana**
**Advocate**
**Bheemunipatnam**
**Cell No.8933229321**

**Before the Honourable Deputy Registrar of Chits/Arbitration at Vizianagaram.**

**(Application for reference of a dispute for arbitration)**

**A.C.P. 26/2021**

**Between:**

Gowri Shankar Chits represented by its Manager/Foreman K.Lakshmana Gupta ...Disputant

**And:**

Ch.Umamaheswari & 3 Others ...Opponents

**3rd Opponent :** Ch.Veeraswamy, resident of Flat No.501, Brundavan Vihar, Srinagar Colony, Bakkannapalem Road, Beside Post Office, Visakhapatnam-48.

Please take notice that the above A.C.P. filed by the disputant for recovery of amount due under chit stands posted to **02.11.2021** for your appearance and you should appear before the above and said court, on that day at about **10-30 A.M.** through your advocate or agent or in person without fail. If you failed to appear before the Court, the matter will be decided exparte in your presence.

(As per the orders dated 14.09.2021 of the Honourable Court)

Vizianagaram,
Date: 07/10/2021

**Chintapalli Appa Rao,**
**Advocate for the Disputant**

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**

**O.S.1377/2017**

**Between :**

**Koppala Ram Kumar ...Plaintffs**

**And :**

**Vasupalli Bheemudu & others ...Defendants**

**NOTICE**

**To**

**R2 : SONTANA JOSEPH, S/o. late Sontana Appala Swamy, Hindu, 53 years, W/as Mali in NAD, Emp.T.No.4233, GPF No.698271, Naval Armament Depot (NAD), NAD Road, Visakhapatnam-09**

Please take notice that the above named Plaintiff has instituted the above case against you and the same stands posted to **20-10-2021** for your appearance, on that day at **10-30 A.M.** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.

**KATTA SRINIVASA RAO**
**Advocate**
**Visakhapatnam**
**Cell No: 94403 46267**

# టీటీడీ నూతన బోర్డు తొలి సమావేశం



తిరుపతి : టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు వై.వి.సుబ్బారెడ్డి అధ్యక్షతన గురువారం తిరుమల అన్నమయ్య భవనంలో నూతన బోర్డు తొలి సమావేశం జరిగింది. ధర్మకర్తల మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల వివరాలు.

జమ్మూలో శ్రీ వేంకటేశ్వర ఆలయ నిర్మాణానికి రూ.17.40 కోట్లతో టెండర్లకు ఆమోదం. అలిపిరి కాలిబాట సుందరీకరణ పనులకు రూ.7.50 కోట్లతో టెండర్లకు ఆమోదం.

తిరుమల లోని వరాహ స్వామి విశ్రాంతి భవనం-2లో పలు ప్రత్యేక అభివృద్ధి పనులు మరియు మరమ్మతులు చేపట్టేందుకు రూ.2.61 కోట్లతో టెండర్లకు ఆమోదం.

స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని సెంటర్ ఫర్ అడ్వాన్స్ రీసెర్చి భవనంలో అదనంగా 4, 5 అంతస్తుల నిర్మాణానికి రూ.4.46 కోట్లతో టెండర్లకు ఆమోదం.

# వరుసగా రెండో ఏడాది వైయస్సార్ ఆసరా

**- విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం**



సీతమ్మధార : మహిళ సంఘాల పొదుపు ఖాతాలలో వరసుగా వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా వరసగా రెండవ ఏడాది నగదు వేయటం జరిగింది ఈ శుభసందర్భంగా లబ్ధిదారు మహిళలుతో ఈరోజు విశాఖ ఉత్తర నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు సూచనలు మేరకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఆలు శంకర్ రావు,కార్పొరేటర్లు కఠారి అనిల్ కుమార్ రాజు,సాడి పద్మరెడ్డి,ఆళ్ళ లీలావతి, పి.ఉషశ్రీ,కె.కామేశ్వరి, వెంకట రమణ, కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,రాష్ట్ర డైరెక్టర్లు పైడి రమణ,జి.వి రమణి,సీనియర్ నాయకులు కిరణ్ రాజు,షైక్ బాబ్జి, రాఘవులు,¬ s.చిన్నా,కృపారావు,గురువాజి, కార్యకర్తలు,వైయస్సార్ ఆసరా లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ శ్రీ శారదాపీఠంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**- బాలా త్రిపురసుందరి అవతారంలో అమ్మవారి దర్శనం**

**- రాజశ్యామల అమ్మవారికి విశేష అభిషేకం**





విశాఖపట్నం : విశాఖ శ్రీ శారదాపీఠంలో శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి శరన్నవరాత్రి మహోత్స వాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు రాజశ్యామల అమ్మవారు బాలాత్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం ఉదయం పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర స్వామి, శ్రీ స్వాత్మానందేంద్ర స్వామి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. మహాగణపతి పూజతో నవరాత్రి వేడుకలకు అంకురార్పణ చేశారు. అంతకుముందు పీఠాధిపతులు గోపూజ నిర్వహించి పీఠం ప్రాంగణంలోని దేవతామూర్తుల ఆలయాలను సందర్శించారు. రాజశ్యామల అమ్మవారి ఆలయంలో విశేష అభిషేకాన్ని నిర్వహించారు. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి చేతులమీదుగా పంచామృతాభిషేకం సాగింది. అభిషేక సమయంలో రాజశ్యామల అమ్మవారు భక్తులకు నిజరూపంలో దర్శనమిచ్చారు. పీఠం ప్రాంగణంలోని యాగశాలలో చండీ హోమాన్ని చేపట్టారు. లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ నవరాత్రుల్లో విశాఖ శ్రీ శారదా పీఠం ఈ యాగాన్ని ఆనవాయితీగా చేపడుతోంది. ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్ధిస్తూ శ్రీమత్ దేవీ భాగవత పారాయణ నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో శ్రీమత్ దేవీ భాగవత పారాయణ వింటే సకల శు భాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం. శ్రీ శారదా స్వరూప రాజశ్యామల, చంద్రమౌళీశ్వరులకు ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర స్వామి పీఠార్చన నిర్వహించారు.

# పెదశేష వాహనంపై విహరించిన మలయప్పస్వామి



తిరుమల : తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ రోజు సాయంత్రం ధ్వజారోహణతో అంగరంగ వైభవంగా ప్రారంభమైన ఈ వేడుకల్లో భాగంగా శ్రీవారి వాహన సేవలను ప్రారంభించారు. తొలిరోజు పెదశేష వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారిని ఆలయ మండపంలో కొలువుదీర్చి వాహన సేవ నిర్వహించారు.

స్వామివారి వాహనాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. తితిదే ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, ఈవో జవహర్‌రెడ్డి, అదనపు ఈవో ధర్మారెడ్డి, తితిదే పాలకమండలి సభ్యులు వాహన సేవలో పాల్గొన్నారు.

# ఏయూతో ఫార్మ సంస్థలు ఎంఓయూ

**ఫార్మశీ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటులో సహకారం అందించాలి**

**వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయంతో ఐజెంట్ డ్రగ్ రీసెర్చ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, సురక్ష ఫార్మ సంస్థలు అవగాహన ఒప్పందం చేసుకున్నారు. గురువారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఐజెంట్ సంస్థ సిఈఓ డాక్టర్ ఆర్.ఎస్.ఆర్.ఎస్ వర్మ, సురక్ష ఫార్మ సంస్థ సిఈఓ ఎం.నాగేశ్వర రావు గుప్త, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్‌లు సంతకాలు చేశారు. ఏయూతో సంయుక్తంగా పరిశోధన, ప్రాజెక్టుల నిర్వహణ జరిపే దిశగా ఈ ఎంఓయూ చేసుకున్నాయి. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నెలకొల్పుతున్న ఫార్మ టెస్టింగ్ ల్యాబరేటరీ ఏర్పాటు, నిర్వహణ లో సహకారం, సూచనలు అందించాలని వీరిని ఆహ్వానించారు. ప్రస్తుత యువతరానికి నూతన అవకాశాల మార్గాన్ని చూపించే దిశగా పనిచేస్తున్నామని, దీనిలో పరిశ్రమల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఉన్నత విద్యపై ప్రత్యేక ఆసక్తి చూపుతూ సంపూర్ణ సహకారం అందిస్తున్నారన్నారు.యువతను ఉపాధి అవకాశాలు పొందే నిపుణులుగా తీర్చిదిద్దాలని ఆయన ఆశిస్తున్నారన్నారు. దీనికి అనుగుణంగా విశ్వవిద్యాలయం పనిచేస్తున్న విధానం వివరించారు. ఐజెంట్ ఫార్మ సిఈఓ వర్మ మాట్లాడుతూ జీవ శాస్త్రాలకు సంబంధించిన ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. వర్సిటీకి వచ్చే ప్రతిభావంతులైన విద్యార్థులే పెద్ద వనరుగా మారుతారన్నారు. పరిశోధన తపన, ఆసక్తి కలిగిన వారిని గుర్తించి ప్రోత్సహించాలన్నారు. ఈ ప్రక్రియలో వర్సిటీ పూర్వవిద్యార్థులుగా తాము సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, పాలక మండలి సభ్యురాలు ఆచార్య క్రిష్ణమంజరి పవార్, ఫార్మశీ కళాశాల ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నైపై పంజాబ్ అలవోక విజయం

*ఐపీఎల్-2021లో పంజాబ్ కింగ్స్ మెరిసింది. బలమైన చెన్నై సూపర్ కింగ్స్ జట్టుపై 6 వికెట్ల తేడాతో అలవోకగా విజయం సాధించింది. సీఎస్కే నిర్దేశించిన 135 పరుగుల లక్ష్యాన్ని కేవలం 13 ఓవర్లలోనే ఛేదించింది. కెప్టెన్ కేఎల్ రాహుల్ ( 98బీ 42 బంతుల్లో 7 ఫోర్లు, 8 సిక్సలు) మెరుపు ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోవడంతో ఆ జట్టుకు సునాయాస విజయం లభించింది. చెన్నై నిర్దేశించిన మోస్తరు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పంజాబ్ ఆది నుంచే దూకుడుగా ఆడింది. ఓపెనర్లు కేఎల్ రాహుల్, మయాంక్ అగర్వాల్ చెన్నై బౌలర్లపై విరుచుకుపడ్డారు.*

*ఈ క్రమంలో పంజాబ్‌కు ఐదో ఓవర్‌లో తొలి ఎదురుదెబ్బ తగిలింది. శార్దూల్ ఠాకూర్ వేసిన ఐదో ఓవర్‌లో పంజాబ్ కింగ్స్ వరుసగా రెండు వికెట్లు కోల్పోయింది. మూడో బంతికి మయాంక్ అగర్వాల్ (12) ఎల్బీడబ్ల్యూగా వెనుదిరగ్గా.. చివరి బంతికి సర్ఫారాజ్ ఖాన్ డకౌటయ్యాడు. దీపక్ చాహర్ వేసిన తొమ్మిదో ఓవర్లో చివరి బంతికి షారూక్ ఖాన్(8) బ్రావోకి క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు.*

# వినియోగాదారులకు 24×7 నిరంతరాయ, నాణ్యమైన విద్యుత్ అందించాలి

**ఇపిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు**



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ కె.సంతోషరావు విశాఖపట్టణం సర్కిల్ కార్యాలయంలో గల శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య మీటింగ్ హాల్ లో గురువారం విశాఖ సర్కిల్ పని తీరుపై సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్లు మరియు అసిస్టెంటు అకౌంట్స్ ఆఫీసర్ స్థాయి అధికారుల వరకు సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలో ఇటీవల సంభవించిన గులాబ్ తుఫాన్ సమయంలో సకాలంలో ప్రజలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడంలో అధికార సిబ్బంది మరియు యంత్రాంగము యుద్ధ ప్రాతిపదికన శ్రమించారని, ప్రజలకు క్షేత్ర స్థాయిలో విద్యుత్ ఉద్యోగులు అందించిన సేవలు ప్రశంసనీయమని ఇ.పి.డి.సి.ఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ కె.సంతోషరావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అధికారులకు ఈ క్రింది విధంగా దిశానిర్దేశము చేసారు.

1) ముందుగా కంపెని యొక్క ఆర్థిక పరిస్థితి మరియు పవర్ పర్చేజెస్ కు అయ్యే ఖర్చును మొదలగు విషయములను అందరికీ తెలియజేసి సంస్థ పని తీరును మరియు ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచాలని కోరారు.

2)వినియోగాదారులు అందరికి 24X7 నిరంతరాయ, నాణ్యమైన విద్యుత్ ను అందించాలని కోరారు.

3)వినియోగదారుల ఫిర్యాదుల మీద సకాలంలో స్పందించాలని, సిటిజన్ చార్టర్లోని కాల పరిమితులను పాటించాలని కోరారు.

4) సంస్థ ఆదాయంలో ఎక్కడా లీకేజిలను లేకుండా చేయాలని అనవసర ఖర్చులను తగ్గించుకోవాలని కోరారు.

5) 33 కెవి. 11 కెవి అంతరాయాలపై మండల వారి, సెక్షన్ల వారి సమీక్షలను నిర్వహించారు. విద్యుత్ సరఫరాలో తరుచుగా వస్తున్న అంతరాయములను సహించబోమని ఇంజనీర్లను హెచ్చరించారు.

6) డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు అన్నింటికీ సకాలములో ముందస్తు నిర్వహణ చర్యలు తీసుకొని ట్రాన్స్ ఫార్మర్ల ఫెయిల్యూర్ లను అరికట్టాలని ఆదేశించారు.

7) విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూడాలని, విద్యుత్ లైన్లకు సరి అయిన క్లియరెన్స్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

8) రెవెన్యూ వసూళ్లను సమీక్ష చేస్తూ నెలవారి డిమాండును తప్పని సరిగా 100% వసూలు చేయాలని మరియు మొండి బకాయలను వసూలు చేసి సంస్థ ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచాలని కోరారు.

9) పెండింగ్ లో ఉన్న కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, ఎల్.టి. మరియు హెచ్.టి. సర్వీసులను సిటిజన్ చార్టర్ లోని కాల పరిమితులకు అనుగుణంగా రిలీజ్ చేయాలని కోరారు.

పై సమావేశమునకు ఇ.పి.డి.సి.ఎల్. చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ కె.సంతోషరావు గారు, డైరెక్టర్ ఆపరేషన్స్ బి.రమేష్ ప్రసాద్, డైరెక్టర్ ఫైనాన్స్ & హెచ్.ఆర్.డి. డి.చంద్రం, చీఫ్ జనరల్ మేనేజర్ ఒ&సి.ఎస్ ఒ.సింహాద్రి, విశాఖపట్టణం సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ డా.ఎ.వి.వి.సూర్య ప్రతాప్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, కార్యనిర్వాహక ఇంజనీర్లు, డిప్యూటీ కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మొబైల్ వ్యాక్సినేషన్ వాహనాలను ప్రారంభించిన జిల్లా కలెక్టరు



విశాఖపట్నం : జిల్లాలో అందుబాటులోకి వచ్చిన మొబైల్ వ్యాక్సినేషన్ వాహనాలు (టీకా ఎక్స్ ప్రెస్ లు) సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున జిల్లా ప్రజలకు పిలుపు నిచ్చారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వాహనాలను (టీకా ఎక్స్ ప్రెస్ లు) ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కేర్ ఇండియా సహకారంతో జిల్లాకు 3 టీకా ఎక్స్ ప్రెస్ వాహనాలు అందుబాటులోకి వచ్చాయని, పాడేరు, చింతపల్లి, అరకు ప్రధాన స్థావరాలుగా ఈ వాహనాలు పని చేస్తాయని తెలిపారు.

ఈ వాహనాల ద్వారా జిల్లాలోని గిరిజన ప్రాంతాలు, హైరిస్క్ ప్రాంతాలలో వ్యాక్సినేషన్ పెద్ద ఎత్తున అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు మొదటి డోసు, రెండవ డోసు తీసుకోలేని వారితో పాటు 18 సంవత్సరాలు దాటిన వారందరికి కోవిడ్ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. వ్యాక్సినేషన్ తక్కువగా అయిన ప్రాంతాలలో మొబైల్ వ్యాక్సినేషన్ ద్వారా ముమ్మరంగా చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్మ్యూనైజెషన్ అధికారి డా. ఎస్.జీవనరాణి, మాస్ మీడియా అధికారి జయ ప్రసాద్, రత్నకుమారి, కేర్ ఇండియా ప్రతినిధి సుబ్రమణ్యం, గణాంక అధికారి రామచంద్రరావు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com